# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంద్రూస్ దావల, గుంటూరు | 4 |
| సాక్ష్యము | జె.కె.డబ్ల్యు.జయకుమార్, నెల్లూరు | 6 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర | 7 |
| కొడవటికంటి రచనలు | డెస్క్ | 8 |
| సాక్ష్యము | వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్) | 9 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 11 |
| వేదముల సాక్ష్యము | వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్) | 13 |
| అక్టోబరు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| పరలోకము - నరకము | జాలాది అన్నమ్మ జోసఫ్, ఒంగోలు | 18 |
| జార్ చక్రవర్తి | లియోటాల్‌స్టాయ్ | 20 |
| సాక్ష్యము | శారా అబ్రాహాము, కాకినాడ | 25 |
| యేసుప్రభువు మా ఇంటికొచ్చారు | గుండాబత్తిని | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్ : 9866 716 506


# HANNA KRUPA®

## Christian Devotional Monthly Magazine

సంపుటి : 13 సంచిక : 4/2012

ప్రభువగు యెహోవాయే నాకు బలము

THE NATIONAL CHURCH OF INDIA 1958

క్రమ సంఖ్య : 124



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannahkrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge :** K. Vani Jessi

# జీవనమంతయు...

ఆరు సంవత్సరాల క్రితం చదువుమీద శ్రద్ధ చూపని నా బంధువుల కుమారుడిని ఒంగోలు ప్రక్కన వేటపాలెంలోని గవర్నమెంటువారు నిర్వహిస్తున్న వృత్తి విద్యా కేంద్రములో చేర్పించాను.

ఆరునెలల తర్వాత శిక్షణ పూర్తి చేసుకొని వచ్చాడు. నాకు అవసరమైన విద్యుత్ పరికరముల పనులన్ని అతనికి ఇచ్చి అందుకు తగిన మూల్యము చెల్లిస్తుండేవాడ్ని. అతనితో పాటుగా వేటపాలెంలో శిక్షణ పూర్తి చేసుకొనిన మరొక యవ్వనస్తుడు కూడా మా అబ్బాయితో కలిసి పనిచేస్తుండే వాడు. కొంత కాలమైన తర్వాత మా బంధువు వారి ఊరు వెళ్ళిపోయాడు. కాని అతని స్నేహితుడు ఒంగోలు ప్రక్కనున్న గ్రామవాసియైనందున నేను పిలిపించినప్పుడల్లా వచ్చి మా చర్చిలో కాని హాస్టల్లో కాని సమస్యలు సరిచేసేవాడు. అందుకు నేను డబ్బులు ఇచ్చేవాడ్ని. ఇలా ఓ సంవత్సరము గడిచిపోయింది. ఒకరోజు నా ఆఫీసులో అతను ఓ అరగంట కూర్చున్న తర్వాత యేసును గూర్చిన రెండు మూడు ప్రశ్నలు నన్ను అడిగాడు. నేను చాలా సిగ్గుపడ్డాను. ఎందుకంటే ఈ సంవత్సర కాలములో నేనెన్నడు అతనికి యేసును అందించలేదు. కాని ఆ రోజు నుండి వీలైనప్పుడల్లా యేసును గురించి చెబుతుండేవాడ్ని.

చదువుకు పనికిరాడని అనుకొని వృత్తి విద్య నేర్చుకొనిన అతని హృదయంలో దేవుడు చదువుమీద విపరీతమైన ఆసక్తి కలిగించాడు. కనుక ఆ సంవత్సరము ఇంటర్ పరీక్ష కొరకు సిద్ధపడి పరీక్ష వ్రాసి పాసయ్యాడు. ఒంగోలులోని ఓ కాలేజిలో బి.యస్సి. వరకు చదివాడు. తను చదువుతూ తన సొంత ఖర్చుల కొరకు కష్టపడి సంపాదించేవాడు. ఇక్కడ చదువు పూర్తి చేసుకొని తమిళనాడు వెళ్ళి యం.సి.ఎ లో చేరాడు. సెలవల్లో వచ్చి నావద్ద ప్రభువును గురించి మాట్లాడుతూ 'తన అవసరాల్లో ప్రభువు ఎలా తోడైయున్నాడో' చెప్పేవాడు.

అతను పుట్టినది అన్యుల కుటుంబము. తల్లిదండ్రులకు ఒకడే సంతానము. ఎక్కడున్నా ప్రతి ఆదివారము ప్రార్ధనకు వెళ్తుండేవాడు. రెండు సంవత్సరముల క్రితం హైదరాబాద్ వెళ్ళాడు. అతని జీతం మూడువేల ఐదువందల రూపాయలు. మొదటినెల జీతం తీసుకొని మూడు వందల యాభై రూపాయలు దశమభాగం అని చెప్పి నాకు ఉత్తరం వ్రాసి పంపించాడు.

ఒకనెల రోజులు గడిచిన తర్వాత ఏడువందలు ఆన్‌లైన్‌లో నాకు పంపించి ఫోన్‌చేసి చెప్పాడు. ఇంత డబ్బు ఎక్కడిది? అన్నాను. ఇప్పుడు నా జీతం ఏడువేలు అన్నాడు.

ఆరు నెలల క్రితం పదిహేను వందలు పంపిస్తూ ఇప్పుడు నా జీతం పదిహేనువేలు అని చెప్పాడు.

మరలా పదిహేను రోజులకు ఒంగోలు వచ్చి నాకు అయిదువందలు ఇచ్చాడు. ఎక్కడివి? అన్నాను. ఈమధ్య ఒక ప్రైవేటు పనిచేశాను. ఒకరాత్రి ఓ ప్రాబ్లమ్ కంప్యూటర్‌లో చేసినందుకు అయిదువేలు ఇచ్చారు అని అన్నాడు.

చివరిగా అగష్టు 11న ఆంధ్ర క్రిష్టియన్ థియొలాజికల్ కాలేజిలో రచయితల సదస్సులో నేను ఉన్నప్పుడు నాకు ఫోన్ చేసి చాలా కష్టపడి వెతుక్కుంటూ వచ్చాడు. అతనితో మాట్లాడి సాగనంపడానికి బయటకు వచ్చినపుడు మూడువేల ఐదువందల రూపాయలు నాకిచ్చాడు. దశమభాగము అన్నాడు.

నా ఆశ్చర్యానికి అవధులు లేవు. నీకు దశమ భాగము తీయాలని ఎవరు చెప్పారు? ఈ ప్రశ్న చాలాకాలము నుండి నా మనస్సులో ఉంది అని అడిగాను.

అంకుల్! యేసుప్రభువు రక్షకుడని నాకెవరు చెప్పారు? అన్నాడు.

నేను చెప్పలేదు. ముందు నువ్వు రక్షణ విషయం తెలుసుకొని నన్ను అడిగిన తర్వాతనే నేను నీకు చెప్పడం ప్రారంభించాను అన్నాను.

అదేవిధంగా దశమభాగము తీయడం కూడా ప్రభువు నాకు బోధించాడు అన్నాడు.

# విలియం కేరి - మహనీయ జీవితం



రచన – ఆంద్రూస్ దావల

కేరి ప్రసంగాలు బైబిలు ఆధారితమైనా, వ్యక్తిగతంగానూ, పరిశుద్ధాత్మ ప్రేరేపితంగానూ, ఆయన విశ్వసించిన ప్రముఖ భావాలు, ఆయన ప్రసంగాలకు పట్టుగొమ్మలయ్యాయి. "భూమిపైనున్న ఏ మానవులైనా పేరెత్తి చెప్పే, వేలెత్తి చూపే దేవుళ్ళ వలన మీరు రక్షణ పొందలేరు" అనే వాక్య భావంపైన కేరి అతి తరచుగా వాక్యోపదేశం చేసేవాడు. అందుకే " యేసునామం మాత్రమే నమ్మండి! యేసుమాత్రమే మిమ్మును రక్షింపగలడు" అంటూ వీధుల వెంటపడి కేకలు వేసేవాడు. మనసు మార్చుకుని, వెనుకటి పాపజీవితం మానుకొని, క్రీస్తు కార్చిన రక్తంలో తడిచి పునీతమయ్యామనే అనుభూతి పొంది, తమను తాము క్రీస్తుకు సమర్పించుకున్నామనుకొనిన వారిని మాత్రమే బాప్తీస్మమిచ్చి సంఘంలోనికి ఆహ్వానించాడు. సంగంలో చేరిన కొత్తవారికి క్రమం తప్పకుండా జ్ఞానోపదేశం చేసేవాడు. వారు క్రీస్తులో వాక్యాచరణతో బలసంపన్నులయే వరకు కనిపెడుతూ ప్రసవ వేదన పొందేవాడు.

క్రైస్తవుడెవరూ ఏకాంతంగా ఉండకూడదని కేరి ఉద్దేశ్యం. ఒకడు క్రైస్తవుడయ్యాక, తక్షణమే ఇతరులను క్రీస్తును పరిచయం చేయడానికి సిద్ధమవాలి. క్రీస్తును ఇతరులకు పరిచయం చేసేవారమని మనం క్రైస్తవులుగా పిలువబడుతున్నాం. "క్రీస్తును ప్రకటించని యెడల మనకు శ్రమ" అని గగ్గోలు పెట్టేవాడు. ఉత్తర భారతదేశమంతటా సువార్త మోసుకు తిరగాలని ఆయన ప్రగాఢ వాంఛ కాని, ప్రారంభదశలోనే ఆయన కొన్ని సందర్భాలలో నిరాశకు గురయ్యాడు. మనసు మార్చుకొని క్రైస్తవులయ్యారనుకొనిన వారు, కులానికి, సమాజానికి భయపడి జారుకునేవారు. అలా వెళ్ళిన వారు కొందరు తిరిగి కేరి యొద్దకు రాలేదు. క్రైస్తవ మతం అంగీకరించాలని మనసున్నా శ్రమలకు భయపడి, ఆస్తిపాస్తులు, అండ, ఆదరువులు కోల్పోతామని బాప్తీస్మం స్వీకరించడానికి వెనుకాడేవారు. అయినా కేరి ఏడేళ్ళపాటు నిర్విరామంగా శ్రమించి, ఫలితాలను కళ్ళజూసిన కృషీవలుడయ్యాడు.

విలియంకేరి ఇంగ్లండు దేశం నుండి వచ్చిన తొలిదినాల్లో తక్షణ ఫలితాలు ఆశించాడు. గాని, పరిస్థితులు ఆకళింపు చేసుకున్నాక ఒక వ్యక్తి మారుమనస్సు పొందడమనేది, మానవసాధ్యం కాదని, అది పరిశుద్ధాత్మ ప్రక్రియ అని తెలుసుకున్నాడు. ఒక హైందవుడు లేదా ముస్లిం, సిక్కు, జైన మనస్థుడు మనసు మార్చుకోవాలంటే అది పరిశుద్ధాత్మ మూలంగానే జరగాలనే పరమసత్యాన్ని కేరి ఆచరణలో తెలుసుకున్నాడు.

ఆత్మ సహాయం లేకుండా ఒక వ్యక్తి, మరొక వ్యక్తిని పరివర్తించలేడు. ఆత్మ సహాయం లేకుండా ప్రపంచమంతా ఏకమైనా ఒక ప్రాణిని కదిలించడం అసాధ్యం. ఎవరేమి చేయతలపెట్టినా, అది క్రీస్తు ద్వారానే సఫలమవ్వాలి. మానవులమైన మనం నిమిత్త మాత్రులైన సేవకులమే. మనకు మనంగా కానుకలుగా క్రీస్తు చేతుల కప్పగించుకోవాలి. మనం పనిముట్లము మాత్రమే. ఆయనతో వాడుకోబడాలి. కార్యములేవైనా మనం తలపెట్టినా, సాధించేది ఆయనే. ఆయన కదిపితే తప్ప మనం కదలం. ఘనత సమస్తం ఆయనకే చెందాలి.

ఆలిఫుడ్ యూనివర్సిటీ గ్రంధాలయంలో హెన్రీ మార్టిన్ అనే మేధావి ఉత్తరానికి జవాబుగా వ్రాసిన వాక్యాలు కొన్ని ఈనాటికి భద్రపరచబడున్నాయి. "యేసు పిలిచాడు నేను వచ్చాను, ఆయన పిలిచాడు గనుకనే నేనిక్కడున్నాను. ఆయన చెప్పింది చేశాను. ఆయన ప్రేరేపించిందే తల దాల్చాను. ఇక్కడ వల విసరమన్నాడు కాబట్టి విసిరాను. వల విసురుతున్నాను. విసురుతూనే ఉంటాను. చివరి శ్వాస వరకు. చేపలు దొరికాయా, దొరకలేదా? అది నాకనవసరం. గుర్తించవలసిన పని ఆయనదే. జీవితమనే ఈ నిశి రాత్రంతా సముద్రంలో వల విసురూతనే ఉంటాను. ఎందుకంటే ఆయన చెప్పాడు గనుక. ఫలమా – నిష్ఫలమా? అది ఆయనే చూచుకుంటాడు." విలియంకేరి ఏడు సంవత్సరాలు స్థిరమనస్సుతో, సహవాసంతో సేవచేశారు. "పులిసినపిండి" ఉపమానం కేరికెంతో ఆదరణ నిచ్చింది.

కలకత్తా, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఫలితాలు ఆలస్యమయ్యాయి. సెరంపూర్ సంవత్సరాంతానికే సత్ఫలితాలు మొలకెత్తాయి. కొన్ని ఎండిపోయాయి. మరికొన్ని ముళ్ళ వత్తిడికి అణగిపోయాయి. ఒక్కొక్కరిది ఒక్కొక్క కారణం. బ్రాహ్మణులు కొందరు క్రైస్తవ్యంలోకి రావాలని మనసుపడినా ఉన్నత కులం నుండి పతనమైనట్టుగా సమాజం భావిస్తుందేమోనని సంకోచించారు. పాత దేవతలు శిక్షించి, హింసిస్తారేమోనని భయపడ్డారు.

ఏది ఏమైనా క్రీస్తుదే అంతిమ విజయం. 1800 డిసెంబరు 28వ తేదీన కృష్ణపాల్ అనే వడ్రంగి తన 35వ యేట క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించి బాప్తీస్మం పొందాడు. ఆ ఘనత కేరి, డా.జాన్‌థామస్‌కే దక్కుతుంది. కృష్ణపాల్‌తోపాటు, ఆయన భార్య, ఆమె చెల్లెలు, నలుగురు కుమార్తెలు ఆయన స్నేహితుడు ఓబులు, అతని భార్యకు తెలిసిన మరో విధవరాలు, కేరి కుమారుడు ఫిలిక్స్ ఒకే దినాన హుగ్లీ నదిలో నీటి బాప్తీస్మం పొందారు.

పెతూందర్‌సింగ్ అనే ఉపాధ్యాయుడు అతనితోపాటు మరికొందరు క్రైస్తవ మతం స్వీకరించారు. పెతూందర్ సింగ్, ఆ తరువాత కొద్ది మాసాలకే ప్రసంగికుడై అధికోత్సాహంతో పరిచర్య మొదలుపెట్టాడు. పెరూ అనే ముస్లిం మతం స్వీకరించి సంచలనం సృష్టించాడు. అన్నిటికీ మించి కృష్ణప్రసాద్ అనే బ్రాహ్మణుడు తన 19వ ఏట ప్రభువునంగీకరించి బాప్తీస్మం పొందాడు. ఆ తరువాత వేదాంత విద్యనభ్యసించి గొప్ప ప్రసంగికుడై అభిషక్తుడయ్యాడు. అభ్యుదయవాది కూడా అయిన కృష్ణ ప్రసాద్, కృష్ణపాల్ కుమార్తెను వివాహమాడి కులాంతర వివాహాలకు ఆద్యుడయ్యాడు. ఇలా కొనసాగింది మతమార్పిడి మహోనదం. 1804వ సంవత్సరం 40 మంది బాప్తీస్మం స్వీకరించగా, కృష్ణపాల్- బెంగాలులోనే ప్రప్రథమ చర్చి కట్టాడు. ఒక దీపం కొన్ని వందలు, వేల దీపాలు వెలిగించినట్టుగా, ఎవరికి వారుగా శ్రమించి బాప్తీస్మం పరంపర సాగించారు. ఆత్మలను సాధించారు. ప్రతి ఒక క్రైస్తవుడు, ఒక మిషనెరిగా వ్యక్తిగత సాక్ష్యంతో సువార్త సేవకు ఊతమిచ్చారు. ఒక దినం కేరి, ఆండ్రూ పుల్లర్‌కు ఉత్తరం వ్రాశాడు. మీరు ఉన్నపాటున, హఠాత్తుగా ఇండియాకు రండి! ఈ దేశక్రైస్తవుల ఉత్సాహం కళ్ళారా చూసి తరించవచ్చు. దేవుని యెడల భక్తి, విశ్వాసాలకు భారతదేశం ధీటైన నెలవు. చాలా గొప్పదేశం అనేది ఆ ఉత్తరం సారాంశం.

కలకత్తాలోని క్రైస్తవ ప్రజలకోసం బౌ బజారులో ఒక చర్చి కట్టించారు. కృష్ణపాల్, ఆ చర్చిలో బెంగాలి భాషతో అతి తరచుగా ప్రసంగించేవాడు. ఆ చర్చిలోనే ఆథోనిరామ్ జడ్సన్ 1812వ సంవత్సరం సెప్టెంబర్ 6వ తేదీన భార్యతో బాప్తీస్మం పొందాడు. అది అపోస్తలులు శ్రమల ద్వారా దేవుని రాజ్యంలో ప్రవేశించినట్లు, బెంగాలి ప్రజలు కూడా "శ్రమలు" అనే మార్గం గుండానే దేవుని సన్నిధికి వచ్చారు.

**మిషనెరీగా కేరి :** క్రితంలో ఎవ్వరూ ఎక్కని భూశిఖరాలు ఎక్కాలని, ఆ పరిసరాలు, వాతావరణం లాంటి విషయాలు తెలుసుకోవాలనే కుతూహలంతో పర్వతారోహణ చేసిన వారున్నారు. ప్రపంచంలో ఎత్తయిన పర్వత శిఖరం "ఎవరెస్ట్"ను ఎడ్మండ్ హిల్లర్, జాన్ హంట్, నార్వే టెంజింగ్ అధిరోహించి, అనుభూతి పొందారు. ఎవరికీ తెలియని భూభాగాలు కనుగొనాలని కోలంబస్, వాస్కోడిగామా లాంటివారు జీవితాలే వెచ్చించారు. సముద్ర గర్భాలలో, ఆ లోతుల్లో ఉన్న భూమిని తాకాలని ప్రయత్నించినవారు, చంద్రునిపై దిగి అక్కడేమున్నాయో తడిమి చూడాలని ప్రాణాలే ఎరగా పెట్టినవారున్నారు. కాని, అదంతా భౌతికమైన కుతూహలం మాత్రమే. అది తీర్చుకుని విరమించుకున్నారు.

విలియం కేరి కోరుకున్నది పారలౌకిక పరిశోధన, తాననుభవించిన రక్షణానందం ప్రపంచానికంతా పంచిపెట్టాలని, తానెరిగిన క్రీస్తు దేవుని సాటి మానవులకు పరిచయం చేయాలనే తృష్ణతో తానెన్నడూ ఎరగని దేశానికి తరలివచ్చి, ఆ దేశం తన దేశంగా, ఆ దేశ ప్రజలు తన సోదరులుగా భావించి వారికి రక్షణానుభవం అందించి ఆ అనభవైక ఉషోదయాన్ని వారి ముఖాలలో చూడాలని, పస్తులుండి పరిచర్య చేసిన కేరి సాటిలేని విశ్వమానవుడు.

# నిద్రలేమి కలిగించిన యేసయ్యకు వందనాలు

రాత్రి నాకు మంచి నిద్ర అనుగ్రహించినందుకు వందనాలు యేసయ్యా! అని మనం ప్రార్ధన చేసుకుంటాము. కానీ నిద్ర పట్టకుండ చేసినందుకు యేసయ్యకు వందనాలేంటి అనే ప్రశ్న ఈ నా సాక్ష్యం చదువుతున్న మీకు కలగటంలో ఆశ్చర్యమేమీ లేదు.

2012సం॥ మే మాసంలో నా భార్యకు (ఫేసియల్ పెరాలసిస్) ముఖానికి ఒక ప్రక్క పక్షవాతం వచ్చింది, దాని వలన నోరు కుడిభాగం ఒక ప్రక్కకు లాగినట్లుంది, అందువలన మాట సరిగా పలకలేకపోవడం, నీళ్ళు త్రాగుతుంటే కొన్ని నీళ్ళు బయటకు రావడం జరుగుతుంది. అలాంటి పరిస్థితిలో మేమెంతో కృంగిపోయాము. డాక్టర్‌ని సంప్రదించగా సిటి స్కాన్ తీయాలన్నారు. స్కాన్ తీయించాము. దేవుని కృపవలన మెదడులో ఏమి సమస్య లేదని చెప్పినారు. మా కుమార్తె నర్సుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్నందున అన్ని పరీక్షలు త్వరగా చేయించడం జరిగింది. డాక్టర్ సలహా మేరకు ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం ఫిజియోథెరపి చేయించాము. కరెంటు ట్రీట్‌మెంట్ చేసి కొన్ని రోజులు చేయించుకోవాలని చెప్పి కొన్ని మందులు వ్రాసి ఇచ్చారు. నేను నా భార్య నెల్లూరు బాప్టిస్టు మిషన్ ఆసుపత్రిలో సేవ చేసి రిటైర్ అయ్యాము. డెబ్బై సంవత్సరాల వయసులో దేవుడు మమ్మును కాచి కాపాడుతున్నందుకు ఆయనకు వందనాలు. మే 23వ తేదీ రాత్రి నాకు సరిగా నిద్ర పట్టలేదు. తెల్లవారు జామున మూడు గంటల పదిహేను నిమిషాలకు బాత్‌రూంలో ఏదో శబ్ధం వినిపించింది. నేను త్వరగా లేచి చూచేసరికి నా భార్య బాత్‌రూంలో సింక్‌కి గోడకు మధ్య పడిపోయి అపస్మారక స్థితిలో ఉంది. కండ్లు తేలేసింది. ఆ దృశ్యం చూచి దగ్గరకు వెళ్ళి అప్రయత్నంగా ఆమె వీపుపై రెండుసార్లు తట్టాను. వీపుపై తట్టాలనే తలంపు యేసయ్య నాలో కలుగజేశాడు. వెంటనే మా పిల్లల్ని పెద్దగా పిలిచాను. నా అరుపుకు గాఢ నిద్రలోనున్న నా ఇద్దరు కుమారులు, కోడళ్ళు లేచి వచ్చి ఆమెను ఎత్తుకొని మంచంపై పడుకోబెట్టి వేడి కాఫీ ఇచ్చారు. అప్పటికి ఆమె బాగానే ఉందని అనుకున్నాము. ఆసుపత్రికి వెళ్దామంటే 'వద్దు నాకు బాగానే ఉంది' అని చెప్పింది. కానీ ఉదయం ఆరు గంటల సమయంలో ఒళ్ళంతా చల్లబడి పోయింది. నిలబడలేక పోతోంది. వెంటనే మా కోడలు ఎ.ఎన్.ఎం. రెండు చంచాల పంచదార నోట్లోవేసి నీళ్ళు ఇచ్చింది. కొంచెంసేపటికి కొంత శక్తి పుంజుకున్నది. వెంటనే ఆటోలో ఆసుపత్రికి తీసుకెళ్ళాం. అక్కడ డాక్టర్లు పరీక్షలు చేసి సూదిమందిచ్చి ఐ.సి.యు.లో చేర్చారు. దేవుని మహా కృప వలన 24వ తేది మధ్యాహ్నము రెండు గంటలకంతా బాగా కోలుకుంది. అదేకాకుండా ముఖానికి వచ్చిన పక్షవాతం మాయమైపోయింది. అదే రోజు సాయంత్రం ఐ.సి.యు. నుండి ప్రైవేటు వార్డుకు మారాము. మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చాము. ఇంట్లో అడుగుపెట్టిన వెంటనే దేవునికి వందనాలు చెల్లించి ప్రార్ధన చేసుకున్నాము. ఆపదలలో, అనారోగ్యాలలో, సుఖదుఃఖాలలో మమ్ములను కాపాడుతున్న యేసయ్యకు వందనాలు.

ఆ దినం యేసయ్య నాకు మంచి నిద్ర అనుగ్రహించి ఉంటే నేను ఉదయం ఆరు గంటలకు నిద్రలేచి ఉండేవాడ్ని. అప్పటికి బాత్‌రూంలో పడిపోయిన నా భార్య చనిపోయి ఉండేది.

అందుకే నిద్రలేమి కలిగించిన యేసయ్యకు వందనాలు చెల్లించాను.

"ఆయన ఒక్కడే మహాశ్చర్యకార్యములు చేయువాడు. ఆయన కృప నిరంతరముండును" కీర్తనలు 136:4

జె.కె.డబ్ల్యు. జయకుమార్,
నెల్లూరు.

# ప్రయాణంలో ఓ మజిలి

మే నెల ఉదయం సర్కార్ ఎక్స్‌ప్రెస్ సామర్లకోట స్టేషన్ సమీపిస్తుంది. నాకు దగ్గరలో బెర్తుల మీద ఇద్దరు యవ్వన దంపతులు కూడా ప్రయాణం చేస్తున్నారు. ఒక సంవత్సరం వయస్సున్న కుమార్తెతో వారున్నారు. ఆ పాప నిద్ర లేచిన తర్వాత ఆ పాపకు తలనిండా వెంట్రుకలు చాలా పెద్దగా పెరిగాయి. సన్నగా తెల్లగా ఉన్నది. ఆ పాప తల్లిదండ్రులు కూడా సన్నగా తెల్లగా ఉన్నారు. కొంచెం సేపటికి ఆ పాపను ఎత్తుకోవాలనే కోరిక నాలో ఎక్కువైనందున తల్లిదండ్రుల వద్దనుండి తీసుకొని ఎత్తుకున్నాను.

ఒంగోలులోని నా స్నేహితుడు గుమ్మడి సామ్యేలు అతని భార్య కూడా నాతో ప్రయాణం చేస్తున్నారు. వారి కనిష్టకుమార్తె ప్రియదర్శిని వివాహ సంబందం ఖాయపరచ డానికి కాకినాడ వెళ్తున్నాము.

ఇప్పుడు నేనెత్తుకొనిన పాప తల్లిదండ్రులు నన్ను పలకరించారు. నా చొక్కాకు తగిలించి ఉన్న యేసు అందరికి ప్రభువు అనినమాటను బట్టి నేను దైవసేవకుడనని గ్రహించి వారు మాట్లాడారు. వారిద్దరు అన్యజనాంగములో నుండి ప్రభువును అంగీకరించిన వారని తెలుసుకొని నేను కూడా చాలా ఆసక్తిగా వారితో మాట్లాడాను. అతనిపేరు రాజకుమార్, ఆమె పద్మజ. ఇద్దరు బాగా చదివినవారు. రాజకుమార్ సూళ్ళూరుపేట దగ్గర శ్రీహరికోటలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

వారి పాపకోసం ప్రార్ధించమన్నారు. వారికోసం ప్రార్ధించమన్నారు. వారిద్దరు కాకినాడ వాస్తవ్యులే. ట్రైన్ ఆగిన తర్వాత సెలవు తీసుకొని విడిపోయాము.

తర్వాత కాలంలో ఫోనుద్వారా వారితో పరిచయము కొనసాగింది. వారి సెలవులు అయిపోయిన తర్వాత 'షార్'కు తిరిగివెళ్ళారు. వారికి హన్నాకృప పత్రిక పంపబడుతున్నది. నేను వ్రాసిన నవలలు కొన్ని వారి దగ్గర ఉన్నవి. ఒక సంవత్సరం గడిచిన తర్వాత పద్మజ రెండవసారి గర్భవతి అయినందున కాకినాడలోని వారి పుట్టింటికి వెళ్ళింది. రాజకుమార్ ఒక్కడే షార్‌లో ఉన్నాడు.

కొన్ని నెలల తర్వాత పద్మజ ఫోన్ చేసి తనకు ఆడపిల్లని ప్రభువు అనుగ్రహించాడని ప్రార్ధన చేయించు కున్నది. మరలా కొద్దిరోజులలోనే ఫోన్ చేసి – రాజకుమార్ తన వృత్తి ధర్మములో బిల్డింగ్ కొలతలు తీసుకోవడానికి 'షార్'లో ఓ మిద్దె రెండవ అంతస్థులో కొలతలు తీసుకొను చుండగా అక్కడనుండి క్రింద పడిపోయాడు. ప్రార్ధించమని అడిగినది.

ప్రభువు అతనిని కాపాడాడు. మరణం నుండి తప్పించాడు. కొద్దివారాల తర్వాత మరాల డ్యూటీ చేరాడు.

పద్మజ షార్‌కి తిరిగివచ్చిన తర్వాత వారిని చూడాలని నేను ఒంగోలునుండి ఉదయం తొమ్మిది గంటలకు సూళ్ళూరుపేటకు చేరాను. రాజకుమార్ పంపించిన శీను అనే వ్యక్తి మోటార్ సైకిల్‌మీద నన్ను షార్‌కి తీసుకొని వెళ్ళాడు. వార్డు రూం వద్ద రాజకుమార్ నాకు పాస్ తీసుకొని ఇంటికి తీసుకొనివెళ్ళారు.

వారి కుటుంబముతో మధ్యాహ్నం వరకు గడిపి ప్రార్దించి మరల బస్‌లో సూళ్ళూరుపేట స్టేషన్‌కి వచ్చాను. రాజకుమార్ పద్మజ దంపతులు వెయ్యి రూపాయలు కానుక ఇచ్చారు.

మర్నార్‌పుచూర్ – సూళ్ళూరుపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామము. నెల్లూరులో అగ్రికల్చర్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా రిటైరై ఇప్పుడు ప్రభువు సేవచేస్తున్న ఆనందం దేవకుమార్ గారు నా కొరకు పంపించిన మోటారు సైకిల్ మీద వారి గ్రామము వెళ్ళి ప్రార్ధించి మరలా సూళ్ళూరుపేట రైల్వేస్టేషన్‌కి మూడు గంటలకి వచ్చి పినాకినికి టిక్కెట్టు తీసుకొన్నాను. మూడున్నరకి పినాకిని వచ్చింది. ఎదురుగా ఉన్న రైలు పెట్టలోకి ఎక్కాను. ఎక్కడా ఖాళీలేదు. అలా కంపార్ట్‌మెంటు లో నడుస్తూ వెళ్తున్నాను. నా ముందు ఓ ప్రయాణికుడు – కొంచెం స్థలము ఇవ్వండి అని కూర్చున్నవారిని అడిగాడు. ఇది రిజర్వేషన్ పెట్టె డి–ఆరు. డి–మూడులోకి వెళ్ళండి. ఖాళీ ఉన్నది అంటున్నారు.

నేను వెంటనే బండి దిగి డి–మూడు లో ఎక్కాను. తలుపు ప్రక్కన ఇద్దరు నడికారు స్త్రీలు కూర్చునివున్నారు. వారికి ఎదురుగా సీటు ఖాళీగా ఉన్నది. నేను అక్కడ

కూర్చుని నా సూట్‌కేస్ పైన పెట్టాను. కొంచెం సమయము గడిచిన తర్వాత నా ఎదురుగా కూర్చున్న స్త్రీలలో ఒకామె సంచిలో నుండి బైబిల్ తీసి చదువుకుంటుంది. నేను వెంటనే నా పెట్టె తెరచి హన్నాకృప - పత్రికలు రెండు వారిద్దరికి ఇచ్చి యేసుకథ రెండవభాగము, మూడవ భాగము వారికి ఇచ్చాను.

వారు చెన్నై నుండి గుంటూరు కాకానిలోని బైబిల్ మిషన్ స్త్రీల కూడికలకు హాజరవుటకు వెళ్తున్నారని చెప్పారు. వారిద్దరు రెండు వందరూపాయలు ఇచ్చారు. నేను వారికి ఆ పుస్తకాలు ఉచితంగా ఇచ్చాను అని చెప్పినప్పటికి వారు ఒప్పలేదు. నేను ప్రక్కన వచ్చి ఒంగోలులోని నా చిన్న కుమారునికి ఫోన్ చేసి యేసుకథ మొదటిభాగము, గోత్రకర్త, నా స్నేహితుడు పుస్తకాలు, మంచినీళ్ళ సీసా ఒకటి తీసుకొని పినాకిని ఎక్స్‌ప్రెస్ డి-మూడు కంపార్ట్‌మెంట్ వద్దకు రమ్మని చెప్పాను. నా ఎదురుగా కూర్చున్న ఇద్దరు స్త్రీల దగ్గర వారి అడ్రసులు తీసుకొని ఒంగోలు సమీపిస్తుండగా సూట్‌కేసు చేతపట్టుకొన్నప్పుడు ఆ సహోదరిలలో ఒకామె నా చేతిలో ఆరువందల రూపాయలు పెట్టినది. ఇప్పటికే వారిచ్చిన డబ్బులు రెండు వందలు ఎక్కువ అనుకుంటే మరలా ఆరువందలు ఇచ్చారేంటి అన్నాను. చందా ఎంతైనా పరవాలేదు గదండి అన్నారు. ఇంతలో నా కుమారుడు నతనయేలు తీసుకొని వచ్చిన పుస్తకాలు మంచినీళ్ళ సీసాను చూసి వారు ఆశ్చర్యపోయారు. మీ అబ్బాయికి మీరెప్పుడు ఫోన్ చేశారు అని అడిగారు.

అమ్మా! నేను డి-ఆరు కంపార్టుమెంటులో ఎక్కినప్పుడు ఎవరో మరొకరితో డి-మూడుకు వెళ్ళండి, ఖాళీ ఉంది అని చెప్పారు. అలా వారితో చెప్పించింది ప్రభువే. ఆయనే మిమ్మల్ని ఇలా పరిచయం చేయించి నా రచనలు మీకు అందేలా చేశాడు. నేను మీకు డబ్బులు ఆశించకుండా పుస్తకాలు ఇస్తే దేవుడు మీ ద్వారా చాలా డబ్బు ఇప్పించాడు.

నా ప్రయాణాలన్నీ ప్రభువు ఏర్పాటు చేసినట్లుగానే నడుస్తుంటాయి. ఆయనకే వందనాలు అని చెప్పాను.

కొంతకాలం క్రితం సర్కారు ఎక్స్‌ప్రెస్ ప్రయాణంలో కాకినాడ వద్ద పరిచయమైన ప్రభువు బిడ్డలను చూడడానికి వెళ్తే తిరుగు ప్రయాణంలో ప్రభువే చెన్నై నుండి గుంటూరు కాకాని స్త్రీల కూడికలకు వెళ్తున్న తోడికోడళ్లను పరిచయం గావించి నా రచనలు వారికిచ్చాడు.

ఇది ప్రభువు ప్రణాళిక కాదా!

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 25రూ. |
| 2. | జన్మత్వనేహు | - 30రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తివోతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 80రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్ధ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | -75రూ. |
| 25. | జీవనమంతయు | -40రూ. |

+ + +

| | | |
|---|---|---|
| 26. | విశ్వాసము - విజయము | |

**కొడవటికంటి రచనలు మొత్తం ఇప్పటికి ఇరవై ఆరు.**

# సాక్ష్యము

నేను క్రైస్తవుడనైయున్నందుకు సంతోషించు చున్నాను. ఎందుకనగా, సత్యమునెరిగిన అనేకులు – కాదు అనలేని సత్యం, అవును అనలేని మనస్సుల మధ్య నలిగి సతమతమగుచున్నారు. నా తండ్రి తరపున తాతలు గంద్రేటి అప్పల నర్సయ్య పట్నాయక్ (మెంటడ) ఆయన సతీమణి జానకమ్మ (పిట్టాడ). తల్లితరపున శ్రీ పంగ అప్పన్నదొర (సోంపేట) ఆయన సతమణి రాధామణమ్మ (పర్లాకిమిడి). కులమును, ఆస్థులును, స్వకీయులను వదిలి క్రీస్తునందు విశ్వసించిన హేతువు చేత క్రీస్తును అంగీకరించు భాగ్యము నాకు ప్రయాసలేకుండా కలిగినది.

యేసుక్రీస్తునందు విశ్వసించినందున అప్పల నర్సయ్య పట్నాయక్ గారిని, ఆయన కుటుంబమును వెలివేసి చాకలి, మంగలి వారి సేవ అందకుండునట్లును, మంచినీటి బావి యొద్దకు రాకుండునట్లును చేయగా ఆస్థులను, మంటిని వదిలి భీముని పట్టణమునకు వలస పోయి అప్పటికే విద్యావంతులైనందున సువార్తికులు గాను, ఉపాధ్యాయులుగాను జీవనము చేసిరి. వంగ అప్పన్నదొరగారు సువార్త వినుచు ఎవరు నిజదేవుడని ఆలోచిస్తూ కూలీలను పంపిన తరువాత ఇంటికి వచ్చుచుండగానే నేనే నిజమైన దేవుడను అను స్వరము విని క్రీస్తునందు విశ్వసించెను.

శ్రీ వంగ అప్పన్నదొరగారి భార్య తన కుటుంబమును కుటుంబ గౌరవమును వదలలేక భర్తగారిని విడిచి కన్నవారింటికి వెళ్ళిపోయెను. కొద్దికాలములోనే మృత్యువు ఆమెను స్వీకరించినది. ఈయనను తన స్వకీయులు విసర్జించిన రీతిని రాధామణమ్మగారు తృణీకరింపబడి దిక్కులేక క్రైస్తవుల వసతి గృహములో జీవించుచున్న పరిస్థితులలో ఆమెను పెండ్లిచేసుకొనిరి. ఈమె చరిత్ర – ఆసక్తిదాయకము. ఆమె బాల్యవిధవ. ఆమెకు జ్ఞానము తెలియని వయస్సులో ఆనాటి ఆచారానుసారముగా వివాహము జరిగెను. ఆమె భర్త ఎవరో తెలియని వయస్సులో ఆ బాలుడు చనిపోయెను. ఈమె తన కుటుంబికుల ఆచారమర్యాదలు అనుసరించుచు నిష్టగల బ్రాహ్మణ విధవగానుండెను. ఇట్లు జీవించుచు తల్లిదండ్రుల పోషణలో ఉంటు, పుణ్యక్షేత్రములకు యాత్రలు చేయుచుండిన విగ్రహారాధికురాలు. అట్లు పూరి, జగన్నాధము మొదలగు ప్రాంతములకు యాత్రకై వెళ్ళుచుండగా యేసుక్రీస్తు సర్వజనుల రక్షకుడని, పాపప్రాయశ్చిత్తార్ధ బలిగా తన్నుతాను అర్పించుకొనిన పాపవిమోచకుడని విని మనస్సున దాచుకొని ధ్యానము చేయుచుండగా వంశపారంపర్య ఆచారముల వలన, హిందూ మత సిద్ధాంతముల వలనను, తల్లిదండ్రుల యొక్క బంధుమిత్రుల నిర్బంధన వలన ఎటుతోచకయున్న సమయములో ఆమె యొక్క చెల్లెలి వివాహ సందర్భములో ఆమెను తన అత్తవారింటికి పంపుచు ఈమెను తోడుగా పంపిరి. చెల్లిని అత్తగారింట చేర్చిన తరువాత తిరుగు ప్రయాణములో ఆమెకు తోడుగా పంపిన పనివాడు ఎద్దుల బండినడుపుచు ఆమెను స్వగృహమునకు తీసుకొని వచ్చుచుండగా బొబ్బిలి పట్టణము సమీపించెను. అక్కడ రోడ్డుకు సమీపమున మిషెనరి బంగళాను ఆమె గుర్తించి, బండిని ఆపమని బండిని నడుపుచున్న పనివానికి చెప్పి, మూత్రవిసర్జన చేసివస్తాను అని చెప్పి రోడ్డుప్రక్కన బంగళా వరకు గల తుప్పలలోపడి మిషెనరీ వారి యొద్ద చేరెను. ఎంతసేపటికి రానందున పనివానికి దిక్కుతోచకుండెను అయినా సాహసించి తుప్పలలో చుట్టూ వెదకినను ఆమెను కానక వెళ్ళిపోయెను. ఇట్లు ఆమె మంచి ధైర్యము కలిగి సాహసించి క్రీస్తును విశ్వసించెను.

నా తల్లిదండ్రులు విశాఖజిల్లా వాస్తవ్యులు. నా తండ్రిగారు ఉద్యోగరీత్యా కాకినాడ పట్టణములో స్థిరపడిరి. ఆయన హెడ్ పోస్టుమాస్టరుగా రిటైరు అయిరి. 1946 సం॥లో కాకినాడలో నేను విద్యనభ్యసించితిని. 1946 –1949 వరకు బాపట్ల వ్యవసాయ కళాశాలలో బి.యస్సి.

పట్టభద్రుడనైతిని. నాకు తమిళనాడులోని ఆంబూరు పట్టణ వాస్తవ్యులైన జార్జి జెర్మియాగారి ప్రథమ కుమార్తెకు వివాహము చేసిరి. అనేకులు, ఇంచుమించు అందరు ప్రేమవివాహమను కొనుచున్నారు. కొందరైతే ముఖాముఖిగా అడుగుచున్నారు. కొందరు మనస్సులో అనుకొనుచున్నారని కాదు గాని ఆంధ్రునికి తమిళ కన్యకు ఎట్లు సంబంధము కుదిరింది అనేది ప్రశ్న? చాలా పెద్ద ప్రశ్న?

అద్భుతము అంటే ఇదే. ఎట్లనగా నా భార్య యొక్క పెద్ద అన్నతో నేను వ్యవసాయ డిపార్టుమెంటులో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా కలిసి పనిచేసేవారము. కలిసి క్యాంపులు వెళ్ళేవారము. నేను ఆత్మకూరు పట్టణములోను, ఆయన నెల్లూరు పట్టణములోను పనిచేయుచుండేవారము. ఆయనను నేను గమనించేవాడను. ఆయన నన్ను గమనించేవాడు. పొగత్రాగుట, సినిమాలకు పోకుండుట ఇతర దురలవాట్లు మా ఇద్దరికి లేకుండెను. తలగడ క్రింద పరిశుద్ధ బైబిలు గ్రంధము పెట్టుకొనే అలవాటు ఇద్దరికి ఉండెను. ప్రాతఃకాలము పడకమీద నుండగానే పరిశుద్ధ గ్రంధము చదివి, ప్రార్థించిన పిమ్మట పనిపాటలు చూచుకొనేవారము. మద్రాసు రాష్ట్రమును ఆంధ్రప్రదేశ్, తమిళనాడుగ విభజించినపుడు నా బావగారు ఆంధ్రప్రదేశ్ లో ఉండిపోయారు. ఎందుకనగా చిత్తూరు జిల్లాలో వారికి స్థిరాస్థులున్నవి. చిత్తూరు మద్రాసు రాష్ట్ర సరిహద్దు ప్రక్కనే యున్నది. ఇట్లు మేము కలసి పనిచేయుచుండగా ఆయనకు ముగ్గురు చెల్లెండ్రు యున్నట్లు పెద్దఆమెకైతే మాకు సంబంధము ఏర్పాటు చేస్తానన్నారు. అయితే చూడాలి కదా, చూడకుండ ఎట్లు చెబుతాను? అనగా – అర్జంటుగా తన దగ్గరున్న కుటుంబము యొక్క పాత ఫోటో పంపెను. అందు పెద్ద చెల్లెలికి గుర్తు వ్రాశారు. ఆ జాబు చదువకముందు ముగ్గురిలో ఒక అమ్మాయిని ఎంచుకున్నాను. ఆ తరువాత జాబు చదివాను. నేను ఎంచుకున్న అమ్మాయి జాబులో వ్రాసిన అమ్మాయి ఒకటే. తల్లిదండ్రుల సమ్మతి కావాలి కదా అని చెప్పి ఫోటో నా తల్లిదండ్రులకు పంపుచు వారిని కూడా జాబు చదువక ముందు అమ్మాయిని ఎంచుకోమని తరువాత జాబు చదవమని వ్రాశాను. వారు కూడా ఆ అమ్మాయినే ఎంచిరి. ఇట్లు సంబంధము కుదిరింది. పెండ్లి చూపులలో కలుసుకొనువరకు మేము ఒకరినొకరము చూచుకోలేదు. దేవుని దయాపూర్వక సంకల్పము వలన మేము గత అరవై సంవత్సరములు సంతోషకరమైన దాంపత్య జీవితము కలిగియున్నాము. వివాహము 1952 జనవరి 11వ తేదీన జరిగెను. అన్యులు ఈ కాలములో వివాహములు జరిగించుటలేదు. అది మూఢము గనుక ముహూర్తములు కొంతకాలము వరకు లేవు. మా ఉభయ కుటుంబముల క్రైస్తవ విశ్వాసము బైబిలును ఆధారము చేసుకొనియుండెను. ఇప్పుడు నా వయస్సు 85 సంవత్సరాలు. నా భార్య 81సం॥లు. మాకు ఐదుగురు కుమారులు, ఐదుగురు కోడండ్రు. ఒక కుమార్తె, ఒక అల్లుడు, నలుగురు మనుమలు, ఐదుగురు మనుమరాండ్రు ఇద్దరు మునిమనుమలు, ఒక మునిమనుమరాలు గలరు. దేవునికి స్తోత్రములు.

మరియొక అద్భుతము – నా భార్య యొక్క తాతగారి పేరు శ్రీ జి.వి. వేదనాయగం. ఈయన మధురై జమిందారుగారి కుమారుడు. ఈయన తండ్రి నాగరాజు భక్తుడు. ఆయన అతి భక్తి కలిగి బ్రతికియున్న నాగుపామును పూజ గదిలో ఉంచి పూజచేయుచుండెడివాడు, ప్రాతః కాలమున ఐదు గంటలకు పూజ గదికి వెళ్ళి తలుపులు మూసి గంట మ్రోగించుచుండగా పీట క్రిందయున్న నాగుపాము వచ్చి పడగ ఊపుచు గ్రుడ్డు తిని పాలు త్రాగుచుండేది. ఇది ఆయన ప్రతి దినచర్య. ఆయన పూజ చేయుచున్న సమయములోనే ముగ్గురు క్రైస్తవ ప్రచారకులు పాటలు పాడుచు యేసుక్రీస్తుని స్తుతించుచు వెళ్ళేవారు. ఇట్లు ప్రతిదినము జరుగుచుండగా ఆయన సహించలేక వారిని పిలిపించి ఈ రీతిగా రహదారిలో పాడుట యుక్తముగ లేదు. ముఖ్యముగా నా పూజకు అంరాయము కలుగుచున్నది. గనుక ఈ మార్గమున రావద్దని హెచ్చరించెను. కాని వారు యధావిధిగా వచ్చుచుండేవారు. ఇట్లు నా పూజకు అంతరాయము కలిగించుచున్నారు. కాబట్టి మరల వచ్చిన మిమ్మును కొట్టించెదనని హెచ్చరించెను. అయినను పాటలు

**తరువాయి భాగం 28 వ పేజీలో**

# యోగ్యురాలు

4

(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)

రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.

**4. దైవజనులకు పరిచర్య** : పరిచర్య కార్యములు చేయువారు పరలోకమందలి దూతలు, ప్రవక్తను చేర్చు కొనువాడు ప్రవక్త ఫలము పొందును అని యున్నది గదా! దైవసేవలో అభిరుచి కలిగియున్న సంతోషమ్మగారు అనేకులగు సువార్తికులను ఆహ్వానించి గ్రామ ప్రజలకు సువార్తనందించు చుండెడిది. దైవసేవకులు ప్రతిదినము తన ఇంటికి రావాలని, వారి ద్వారా దైవసత్యాలు వినాలని ప్రార్థిస్తారు. రెండు లేక మూడు రోజులు భక్తులు రాకపోతే, ప్రభువా! నీ సేవకులను మా ఇంటికి పంపించు అని విజ్ఞాపన చేసేది. ఒకరోజు నాలుగు తరగతులు మాత్రమే చదివిన సువార్తికుడు ఇంటికరుదెంచెను. ఆయన ధరించిన వస్త్రములు చినిగినట్లుగ గమనించెను. అతనికి ఆతిధ్యమిచ్చి – మోషేగార్ని పిలిచి, అయ్యా! అంగడికి వెళ్లి ఒక షర్టు, పంచె, కండువ తెమ్మని చెప్పెను. మోషేగారు వెళ్ళి, అవి తన కొరకేననుకొని మంచివి తెచ్చెను. ఈ బట్టలు ఆ దైవ సేవకునికి కుట్టించుమని చెప్పెను. భర్తగారు ఆశ్చర్యపడి ఇటువంటి వారంతా సువార్తికులటమ్మా అనెను. సంతోషమ్మ గారు అయ్యా! అట్లనరాదు. ప్రభువు నిన్ను వెళ్ళి సువార్త నందించమంటే నువ్వు వెళ్ళలేదు. గాని వారు ప్రభువు ఆజ్ఞ ప్రకారము వాక్యము ఎత్తుకొని వచ్చారయ్యా. ఇదియే గొప్ప సాక్ష్యము. వారికిస్తేనే దీవెనలయ్యా! నీకు, నీ బిడ్డలకు దీవెనలు దేవుడిస్తాడు అని భర్తగారికి దైవోపదేశములు చేసి, బట్టలు కుట్టించి, దైవజనునికిచ్చి, రెండు దినాలు కూటాలు పెట్టించి ప్రార్థనతో సాగనంపెను.

దైవసేవకులు రాగానే భర్తతో ఈ దినం కోడిని కొయ్యవయ్యా అనేవారట. మనకొరకే గదా అనేవారు మోషేగారు. అందుకు సంతోషమ్మగారు దైవసేవకులు ఊరూరా తిరిగివస్తారు. వారికి సరియైన భోజనం కుదరదు. వారికి శ్రేష్టపదార్థాలు పెట్టమని, అది ఆశీర్వాదకరమని ప్రభువు చెప్పాడని చెప్పింది. కోడికూర దగ్గర ఉండి తానే కూర వడ్డించి, వారు తిన్నప్పుడు సంతృప్తి చెందియుండేది. దైవజనుడొకడు రాత్రి పదకొండు గంటలకు సంతోషమ్మగారి ఇంటికి వచ్చాడు. అందరు భోజనం చేసి పండుకున్నారు. గాని సంతోషమ్మగారు ఆప్యాయతతో లేచి మంచి సుఖాలు అడిగి, అన్నము వండి, పచ్చడి, నెయ్యి, పెరుగు వడ్డించి దైవవాక్యం వింటూ ఆనందపడిందట. ఎన్నో పరిచర్యలు సువార్తికులకు చేసి అప్పుడు విశ్రాంతి తీసుకొనేది.

ఒకరోజు కుమార్తెలలో నొకరు దగ్గర కూర్చుండి అమ్మా! సువార్తికులు వస్తే వారిదగ్గర కూర్చుండి, వడ్డించి సంతోషిస్తావే, మాకు అంత ప్రియముగా వడ్డించవేమిటి? అని ప్రశ్నించెను. అందుకు సంతోషమ్మగారు కుమార్తెతో చిరునవ్వుతో – అమ్మా! మీరు వడ్డించుకోవచ్చు. మీకు మీ అమ్మ ఉన్నది. వారికి ఎవరున్నారు? దేవుని పిల్లలమైన మనమే గదా పరామర్శించవలసినది అని వారిని ఆప్యాయత తో నచ్చజెప్పి పంపినది. అందుకు ఆ కుమార్తె ఇక నేను కూడా సువార్తికులకు పరిచర్య చేస్తాను. అది ప్రభువుకు చేసినట్లే గదా అని అంగీకరించినదట. ఎంతటి లాలిత్యము ఆమె మాటలలో ఉన్నదో గ్రహించగలము.

కడు వృద్ధుడైన సువార్తికుడు ఒకరు సంతోషమ్మ గారి ఇంటికి వచ్చెను. పిల్లలు కడు ఆప్యాయంగా దైవజనుని చేర్చుకొని, నీళ్ళు ఇచ్చి పరామర్శించిరి. అంతట ఆ దైవజనుడు అమ్మా! మా కుమార్తె ఎక్కడకు పోయినది అన్నాడట. ఎవరండి మీ కుమార్తె అని పిల్లలందరు అన్నారట. అప్పుడు ఆ సువార్తికడు నా కుమార్తె సంతోషమ్మ అన్నాడట. పిల్లలందరు ఆశ్చర్యపోయారు. అప్పుడు పిల్లలు అయ్యా! భోజనం చేయండి అన్నారట. అందుకాయన వద్దమ్మా వద్దు. నా కుమార్తె రావాలి, నాకు అన్నం పెట్టాల, నేను తృప్తిగా తినాలి అన్నాడు. అంతలో సంతోషమ్మగారు వచ్చి దైవసేవకుని పరామర్శించి వాక్యము చెప్పించుకొని, తగిన కానుకలు ఇచ్చి పంపించెను. క్రీస్తు ప్రేమను రుచి చూచిన సంతోషమ్మగారు దైవజనులకు తల్లియనియు, కొందరికి కుమార్తెయనియు పేరొందెను.

**5. యెహోవా యీరే! (దేవుడే చూచుకొనును) :** సంతోషమ్మగారు భక్తిని, దానియందలి శక్తిని ప్రభువు దగ్గర నేర్చుకొన్నది. దేవుడే ఆమెకు ఆత్మీయ నడకను నేర్పించెను. విశ్వాసము ప్రయోగించి ఎన్నో కార్యములను సాధించుట – ప్రభువు దగ్గర జవాబులు పొందుట నేర్చుకొనెను. కుటుంబ

విషయంలోగాని, సేవ విషయాలలోగాని ప్రభువును అడిగి సంపాదించుకొనేది.

**ఉజ్జీవ సభలు :** ప్రతి సంవత్సరం రెండుసార్లు కూటములు ఏర్పాటుచేసి, దేవుని వాక్యం సంఘస్తులకు వినిపించేవారు. ఈ సంవత్సరం ఎవర్ని ప్రసంగికులుగా పిలువమంటావు ప్రభువా! అని ప్రార్థించి, ప్రభువు చెప్పిన వారినే ఆహ్వానించిరి.

ఆ సంవత్సరం యన్. దానియేలుగారిని పిలిపించి సభలు చేయించమని ప్రభువు చెప్పెను. ఇంతలో బాపట్లలో ఆయన ప్రసంగించుటకు వస్తున్నట్లు తెలుసుకొని అక్కడకు వెళ్ళెను. అక్కడ యన్. దానియేలు అయ్యగారిని దగ్గుబాడు కూటములకు రమ్మని కోరగా – ఆయనగారు దగ్గుబాటు వంటి కుగ్రామములకు వచ్చుటకు వీలుకాదనెను. సంతోషమ్మగారు ఇంటికి వచ్చి ప్రార్థించగా తప్పక యన్.దానియేలుగారు వస్తారని ప్రభువు తెలిపెను. వెంటనే దానియేలుగారి పేరు కరపత్రములలో ముద్రించి, కూటాలు జరిగించగలమని ప్రచారం చేసిరి. దానియేలుగారు రాలేమన్నారు. ఈమె కరపత్రాలు వేయించిరి. ఎలా జరుగునోయని అందరు ఎదురుచూచిరి.

ఈ విషయం తెలిసిన భర్త మోషేగారు పంతులమ్మా! ఇదేమి పిచ్చి, వారు రాము అని ముఖాముఖిగా చెప్పిరి గదా – నీవు వస్తారు అంటావు, ఎందుకొచ్చిన ఖర్మ ఇది, ఉత్తరం వ్రాసి పారేస్తే ఎంతమంది రమ్మంటే అంతమంది బోధకులు వస్తారు. ఎందుకిదంతా అనెను.

సంతోషమ్మగారు కరపత్రాలు వేయించి, పందిళ్ళు వేయించి, ప్రక్క గ్రామ ప్రజలను ఆహ్వానించిరి. ఎవరు వస్తారు? దానియేలుగారు వస్తారా అని గుసగుసలు బయలు దేరినవి. సంతోషమ్మగారు తప్పక వస్తారని చెప్పుచుండెను. దానియేలుగారు బెంగుళూరు పోవలసియుండెను. కారు చీరాల మీదుగా వెళ్తూ కారు, యాక్సిడెంట్ వల్ల ఆగిపోయినది. ఎందుకిలా కారు ఆగిపోయినదా అని దానియేలు గారు ధ్యానించుచుండగా దగ్గుబాడు కూటాల విషయం గుర్తుకు వచ్చినది. వెంటనే ప్రయాణమై సరిగా కూటాల సమయానికి దగ్గుబాడు వెళ్ళిరి. అందరు, సంతోషమ్మగారి మాట నెరవేరినందుకు సంతోషపడ్డారు. నేనిక్కడ ఉన్నాను. దానియేలు అయ్యగారు, దీవెనమ్మగారు నరసాపురం వెళ్ళుచున్నారు. చిలకలూరిపేట మీదుగా వెళ్తారు అని జో దానియేలుగారు చెప్పిరి. ఉత్తరము కూడా ఇచ్చిరి. నర్సాపురంలో కూటాలకని బయలుదేరిన దానియేలు దంపతులు కారు చెడినందున అది దైవచిత్తము కాదని ఎరిగి దగ్గుబాడుకు వచ్చిరి.

అప్పుడు దానియేలు అయ్యగారు ఇట్లు చెప్పిరి. సంతోషమ్మగారు! కూటాలకు రమ్మని, మమ్మును పంపుమని ప్రార్థించుగాని, కారు చెడిపోవునట్లు ప్రార్థించవద్దమ్మా! అని మనవి చేసిరి. ఎలాంటి ప్రార్థన పట్టుగలదో గ్రహించగలము! ఇట్టి కార్యములు చూచిన ప్రజలు దేవుని మహిమపరచిరి.

**జయప్రదమ్మగారి డాక్టరు చదువు :** ప్రభువు దర్శనముల ద్వారా సంతోషమ్మగార్కి బిడ్డలందరి భవిష్యత్తును గురించి చూపేవాడు. ఒకరోజు దేవుడు పెద్దకుమార్తె జయప్రదమ్మను డాక్టరు కోర్సుకు పంపవలెనని తెలియజేసెను. ఆ మాట విని భర్తగారు పంతులమ్మా! డబ్బులెవరిస్తారు? మనిద్దరికి వచ్చే జీతం 96 రూపాయలే కదా! ఇద్దరు పిల్లలు హైస్కూలు చదువుకు కట్టాలి. మనిద్దరం తినాలి. ఇక ఈ చదువులకు డబ్బులు ఎక్కడ తెచ్చి కట్టగలం అని ప్రశ్నించగా దేవుడు డబ్బు పంపుతానన్నాడు అని జవాబిచ్చినదట – అయినా ఆ మాట వినకుండ, జయప్రదమ్మను గుంటూరులో బి.యస్సి.లో చేర్పించిరి. గాని ఆశ్చర్యకరమైన రీతిలో ఒక మహమ్మదీయుడు ప్రోత్సహించి – జయప్రదమ్మకు డాక్టరు సీటు పొందునట్లుగ చేసెను. ఎక్కడెక్కడ నుండో మనియార్డర్లు వచ్చేవి. దేవుడు చెబుతూ పంపుతూ ఉండేవాడు. ప్రభువు మీదనే ఆనుకొని, పెద్ద ధనికులు సహితం కష్టపడగల చదువును దేవుడే చూచుకుంటాడు అనే విశ్వాసపు మెట్టులో దేవుని చేతి సహాయంతో చదివించగల్గిరి. ప్రభువు తెలియని రీతిగా పంపుచున్న సహాయము చూచుచున్న మోషేగారు ప్రభువు నమ్మకత్వమునకు ఆశ్చర్యపడిరి.

# వేదముల సాక్ష్యము



వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్)

**"యెహోవా (దేవుడు) సెలవిచ్చినదేమనగా - జీవ మార్గమును మరణ మార్గమును నేను మీ ఎదుట పెట్టుచున్నాను. (యిర్మీయా 21:8) చూడము. నేడు నేను జీవమును మేలును, మరణమును కీడును మీ యెదుట ఉంచియున్నాను... జీవమును కోరుకొనుడి'' ద్వితి.30:15,20**

**ఉదా :** నిష్ఠగల ఇద్దరు గొప్ప కులస్తులు ఎడారి మార్గమున కాలినడకను ప్రయాణము చేయుచు దాహము గొనిరి. అంతలో చలివేంద్రం కనిపించింది. అక్కడ నీళ్ళు ఇచ్చే వానిని నీవు ఎవరవని ప్రశ్నించగా అతడు నేను హరిజనుడను అని చెప్పెను. అయితే వారు మాకు నీరు వద్దన్నారు. అతడు ఈ నీళ్ళు మావి కాదండి. మీ నీళ్ళే, త్రాగండి. మా రైతులు చాలా దూరము నుండి తెప్పించి యుంచారు. త్రాగకపోతే చనిపోతారండి. మీరు చాలా దూరము వెళ్ళాలి. ఈ సమీపములో మీకు నీరు ఎక్కడ దొరకదు. దయచేసి త్రాగండి బాబు అని బ్రతిమలాడగ, కొంచెము శంకించి ఒకడు త్రాగెను రెండవవాడు తన నిష్ఠ నియమములకు కట్టుబడి నీటికి త్రాగనొల్లకపోయెను. ఇద్దరు పోవుచుండగా ఎండ దెబ్బకు దాహమునకు గురియై నీటికి త్రాగనొల్లనివాడు మరణించెను. తన మరణమునకు తనే బాధ్యుడు. మరెవరును కాదు. రెండవవాడు నిష్ఠ నియమములను ఉల్లంఘించినను ప్రాణము కాపాడుకున్నాడు. అట్లే దేవుని గొఱ్ఱెపిల్లగా యజ్ఞమైన యేసు రక్తము ద్వారా ఉచితముగా లభించు మోక్షమును నిరాకరించువారు ఘోర నరకమున బడుదురు. వారి నిత్య నాశనమునకు వారే కారకులు. ఉచితముగా లభించు పాప విమోచనమును తృణీకరించువారు ఎంతటి ఘనులైనను, ధనికులైనను సరే, మనశ్శాంతిని మాత్రము కలిగియుండరు. ఇది నిజము. "నేనిచ్చు నీళ్ళు త్రాగువాడె ప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్ళు నిత్య జీవమునకై వానిలో ఊరెడు నీటి బుగ్గగ నుండును. అనియు" (యోహాను 4:14) "శాంతి మీ కనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను. లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రించుట లేదు. మీ హృదయములను కలవరపడనియ్యకుడి. వెరవనియ్యకుడి" (యోహాను 14:27) ''దప్పిగొనినవానిని రానిమ్ము ఇచ్ఛయించు వానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొన నిమ్ము", అనియు యేసు చెప్పెను" (ప్రకటన 22:17) "ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" అని యేసు చెప్పెను. కావున జీవమును కోరుకొనుట నీ వంతు.

యేసుక్రీస్తును మానవులు అంగీకరించకపోవుటకు గల కారణము - యేసు ఇట్లనెను - "నేను లోకమునకు వెలుగును" (యోహాను 8:12). "వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్ క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును" (యోహాను 3:19-21). "లేఖనముల యందు (వేదముల యందు) మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నా యొద్దకు రానొల్లరు." "నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను. మీరు నన్ను అంగీకరింపరు. మరియొకడు తన నామమున వచ్చినయెడల వానిని అంగీకరింతురు" (యోహాను 5:39,40,43)

యేసు చెప్పిన ఈ మాటలు ఎంత సత్యమో చూడుము. తానొక గొప్పవాడినని చెప్పుకొను వానిని ప్రజలు వెంబడించుచున్నారు. దుర్నీతియందు అభిలాష గలవారు అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని వెంబడించు చున్నారు. కొంతమంది క్రైస్తవుల ప్రవర్తన బాగాలేదని

అభ్యంతర పడవద్దు. వెలుగును ప్రేమించక చీకటినే ప్రేమించువారు దుష్ క్రియలు చేయుదురు, అట్టివారిని గూర్చి బైబిలులో ఇట్లు వ్రాయబడియున్నది "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యము (మోక్షము)లో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును... నేనును నా తండ్రియు ఏకమైయున్నాము" (మత్తయి 7:21-23, యోహాను 10:30). అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు. వీరిని గూర్చి ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము. వారి కడుపే వారి దేవుడు. తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు. భూసంబంధమైన వాటియందే మనసునుంచు చున్నారు" (ఫిలిప్పీ 3:18,19) "వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును, వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు. వారి నాశనము కునికి నిద్రపోదు. ఒకనాటి సుఖానుభవము సంతోషమని ఎంచుకొందురు" (2 పేతురు 2:2,3,13).

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" గలతీ 6:7. "దేవునికి పక్షపాతము లేదు" (రోమా 2:11)

**కీ.శే. అధ్యక్ష అనుభవానంద శ్రీ కేశవరాయ శర్మ మండపాక అనుభవ సాక్ష్యము :** విశాఖ పట్టణము జిల్లా భీముని పట్టణములో నేనొక నిష్టగల బ్రాహ్మణ కుటుంబ మందు పుట్టి పెరిగితిని. మా తల్లిదండ్రులు వేగినాటి శాఖకు చెందినవారు. ఇంగ్లీషు బడికి వెళ్ళకముందు నాకు బాగా తెలుగును కొంచెము సంస్కృతమును నేర్పిరి. నేను హిందూ మతమును గూర్చి ఎక్కువగా ఎరిగియుంటిని. దొరలు, మాల మాదిగలు అవలంభించు మతమని తప్ప క్రైస్తవ మతము గూర్చి మరేమియు తెలియదు. 1886లో నా హిందూ మిత్రుడొకడు తనతో కూడ ఆదివారపు బడికి రమ్ము, వారక్కడ మంచి విషయములు నేర్పుదురనెను. నేను వెళ్ళితిని. అక్కడొక ఉపాధ్యాయిని ఆదివారము నెట్లా ఆచరింపవలెనో బోధించెను. నేను వినిన దానిని బట్టి ఆదివారము నాచరించుట ఏకాదశిని పర్వదినములను ఆచరించుట కన్న కష్టతరమనియు, ఆధ్యాత్మికమైనదనియు గ్రహించితిని. గనుక క్రైస్తవ మతముకూడ ఒక మంచి ఆధ్యాత్మిక పవిత్ర మతమైయుండ వలె ననుకొంటిని. జీవితము మారకున్న హృదయములో గొప్ప పాప భారముండునని, క్రీస్తును నమ్మినప్పుడు ఆ భారము తొలగిపోయి జీవితమందు మార్పుగలుగుట గ్రహింతుమని ఒక క్రీస్తు విశ్వాసి చెప్పెను. గనుక అట్టి అనుభవము కొరకాశించుచుంటిని, కొంత కాలమునకు నా పాపములు నేను చూడగలిగితిని. అవి నా పై గొప్ప భారముగా నుండి నేనెక్కడికి వెళ్ళినను దాని మోసుకొని పోయినట్లుండెను. కాని కులమును, బ్రాహ్మణునిగా నాకుండిన గౌరవమును విడువక హిందువుగా నుండి క్రీస్తునందు విశ్వసించుచు యుండవచ్చునను నమ్మకము నాకింకనుండెను. అయినను నా హృదయమందు సంతృప్తి లేకుండెను. 6-7-1887న నేనొక ప్రార్ధన సభలో నుంటిని. ఉపన్యాసకుడు క్రైస్తవుడనగా క్రీస్తువాడనియు, అట్టివారు తప్ప క్రైస్తవులమని చెప్పుకొను ప్రతివారు మోక్షము చేరరని బోధించెను. క్రీస్తును నమ్మువారు ఆయన నిమిత్తము లోకము వలన బుద్ధిహీనులుగా నెంచబడుదురనియు చెప్పెను. నేను క్రీస్తు వాడనగు నిమిత్తము బ్రాహ్మణునిగా నా కుండిన గౌరవమును విడుచుటకు నేనిష్టపడనందున, ఆ మాటలు నా హృదయములో గుచ్చుకొనెను. అప్పుడు గాలివలె ఏదో నాలో ప్రవేశించినట్లు గ్రహించితిని. నా అనుమానములు, ప్రశ్నలు పోయెను. నా పాపభారము మరి కనిపించలేదు. వెంటనే బహిరంగముగా క్రీస్తువాడను కావలెనని నిశ్చయించుకొంటిని. అదియే నా ఆత్మ జన్మము.

19-7-1887న బాప్తీస్మము పొందితిని, మరునాడు నా తండ్రి, హిందువులందరు వచ్చి క్రీస్తును విడుచుటకు బహుగా ప్రోత్సహించిరి. నన్ను క్రైస్తవునిగా జీవించనిచ్చితే వారితో వస్తానని అన్నాను. వారు ఒప్పుకోలేదు. గనుక తిరిగి వెళ్ళుటకు నేనొప్పుకోలేదు. గనుక నా తల్లి ఏడ్చుకుంటూ వచ్చి తన తలను ఇంటి మెట్లపై బాదుకొనసాగెను. ఆ దృశ్యముచే బహుగా వేధింపబడి ఏడ్చితినిగాని క్రీస్తును విడువజాలకుంటిని.

*సశేషం*

## క్విజ్ అక్టోబర్ నెల ప్రశ్నలు 89

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**హోషేయ 1 నుండి 14వ అధ్యాయము వరకు**

**1. దేశములో ఏమి లేకపోవుట యెహోవా చూచెను?**

**2. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును గలతి 6:7, గాని హోషేయలో మూడు రకముల విత్తనములు, మూడు వేర్వేరు పంటలు (కోత) చూచెదము. అవేమిటి?**

## ఈ నెల పోషకులు :

**ఆగష్టు 21 నుండి సెప్టెంబర్ 17, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| కుమారి కె. ప్రసన్నభారతి | ఒంగోలు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ పద్మజ రాజకుమార్ | షార్ | 3000 |
| డాక్టర్ ఫ్రెడరిక్ | చీరాల | 2000 |
| శ్రీ పంతగాని గ్రేషియస్ | ఏలూరు | 1000 |
| శ్రీమతి మల్లెల కుమారి | బాపట్ల | 1000 |
| శ్రీ జీవరత్నం | విజయవాడ | 1000 |
| శ్రీ సత్యకీర్తి | నెల్లూరు | 1000 |
| శ్రీమతి పులుకూరిసూర్యకాంతం | నెల్లూరు | 500 |
| శ్రీమతి రాణి | నాయుడుపేట | 500 |
| శ్రీ బ్రహ్మయ్య | మార్కాపురం | 500 |
| శ్రీ యోగేశ్వర్‌రావు | నర్సరావుపేట | 500 |
| శ్రీమతి నలందా సాలమన్‌రాజు | విజయవాడ | 500 |
| రెవ.డా.ఎబినేజరు | విజయవాడ | 500 |

## సెప్టెంబర్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. దానియేలు భోజనమునకు - శాకధాన్యాదులు, పానముకు నీళ్ళు అడిగినట్లు 1:12లో చూశాము. జీవితాంతము ఆలాగునే ఉన్నారని మీరు భావించు చున్నారా?**

**జవాబు:** రాజు భుజినంచు భోజనమును, పానము చేయు ద్రాక్షరసమును పుచ్చుకొనుట మాత్రమే తనను అపవిత్ర పరచునని దానియేలు భావించి (1:8) వాటిని నిరాక రించితిరని, శాకధాన్యాదులు కోరినాడని 1:12లో చూచు చున్నాము. కాని జీవితాంతము అట్లు జీవించలేదని 10:3 చూచిన మనము గ్రహించగలము. రాజు భుజించు మాంసము, ఆ ద్రాక్షారసము కాక అపవిత్రపరచబడని మాంసము, ద్రాక్షారసము దానియేలు సేవించుచున్నా డనియు, దర్శనము చూచిన పిదప మూడు వారములు అవి కూడా భుజించలేదని మనకు తెలియుచున్నది.

**2. నక్షత్రముల ప్రకాశములో బేధమున్నదని పౌలు 1కొరింథి 15:41లో అనుటకు కారణము దానియేలుకు వివరింపబడిన దని అనుకొనుటకు ఆధారమైన వాక్యమును వివరించండి?**

**జవాబు:** నీతి మార్గమును అనుసరించి నడుచుకొనునట్లు ఎవడు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రముల వలె నిరంతరము ప్రకాశించెదరిని 12:3లో ఉన్నది. కనుక ఎంతమందిని నీతి మార్గమునకు త్రిప్పుదురో ఆ నిష్పత్తిలోనే ప్రకాశము ఉండునని భావించటంలో ఔచిత్య మున్నదనియు అదియే పౌలుగారు 1కొరింథి 12:41లో ఉదహరించినారని మా తాత్పర్యము.

| | | |
|---|---|---|
| శ్రీమతి విజయ దేవకుమార్ | మన్నార్‌పూనురు | 500 |
| శ్రీ మణిరావు | నెల్లూరు | 500 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి ముద్దా అరుణ సామ్యేల్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి అరుణారాయ్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి విక్టోరియా | మార్కాపురం | 300 |
| శ్రీ మాన్యూల్ | విశాఖపట్నం | 200 |
| శ్రీమతి ప్రమీలా సుగుణానందం | నెల్లూరు | 200 |
| శ్రీమతి మాణిక్యం కృపాకర్ | అనంతపురం | 200 |

# విశ్వాసము - విజయము



నా హైస్కూలు చదువు బాగానే సాగుతుంది. పిల్లలందరు వారి వారి వయస్సు ప్రకారం చదువుతున్నారు. పూర్వము పల్లెటూళ్ళలో జీవించిన మాకు ఇప్పుడు పట్టణంలో అందరు చదువుకొనిన ఉద్యోగస్తుల కాపురాల మధ్యలో జీవనం సంతోషంగా కనిపించినా వస్త్రధారణలోను పాకెట్ మనీ విషయంలోను అందరికంటే తక్కువ స్థాయిలో ఉన్నట్లు అనిపించింది. పల్లెటూళ్ళలో చదువుకొనిన కుటుంబాలు ఒకటో రెండో ఉన్నాయి. అందువలన పాదిరిగారి పిల్లలనే ప్రత్యేకస్థానము ఉండేది. మామిడితోటల లోను ఎన్ని కాయలైనా కొనకుండానే లభించేవి. ఇక్కడ పట్నంలో పొయిలో పెట్టే కట్టెలు కూడా కొనుక్కోవాలి. నా తర్వాత పుట్టిన తమ్ముడికి నాకు పద్దెనిమిది నెలలే వ్యత్యాసము - వయస్సులో. అందువలన మేమిద్దరము అన్నదమ్ములవలె కాకుండా ఎక్కువభాగము స్నేహితులుగానే జీవించాము. చాలా విషయాలలో నా తమ్ముడే నాకంటే ఎక్కువ జ్ఞానము కలిగి ఉన్నట్లు గమనించాను.

ఇంటికి పెద్దకుమారుడనయినందువలన తల్లిదండ్రుల సమిష్టి అనుభవాలు, వారి ఆలోచనలు ఎక్కువగా నాలో ప్రతిబింబించేవి అనుకుంటాను. ఇంటి పనులు కూడా ఎక్కువే చేసేవాడిని. మా అమ్మ చిన్నప్పటి నుండి 'ఊలు' స్వెట్టర్లు - లేసుతో ఆడవారు ఉపయోగించే వస్త్రాలు అల్లుతుండేది. ఆ పనితనము నాకు నేర్పించి ఆమె ఇంటి పనులు చేసుకునేటప్పుడు అల్లిక పనులు నాతో చేయించేది. చిన్నప్పుడు సామర్లకోటలో విట్టికర్ గర్ల్స్ స్కూలులో మూడోక్లాసు చదివేటప్పుడు ఆడవాళ్ళ స్కూల్లో ఎలిమెంటరీ చదివేటప్పుడు మధ్యాహ్నం కొంచెం లేటుగా క్లాసులోకి అడుగుపెట్టాను. కమలమ్మ టీచరు ఏం? ఇంత ఆలస్యం? అన్నది. నేను మాట్లాడలేదు. మధ్యాహ్నం కూడా ఆటలు ఆడతారా? అని బెత్తం పైకెత్తింది. నేను ఆటలాడలేదు టీచర్ అన్నాను.

అయితే ఏమి చేస్తున్నావు? అన్నది.

పొయ్యికాడ కూర్చుని ఊదుతున్నాను. మా అమ్మ చెప్పింది అన్నాను భయంగా. ఒక్కసారిగా క్లాసంతా పెద్దగా నవ్వడం మొదలుపెట్టారు. నాకు వాళ్ళు ఎందుకు నవ్వుతున్నారో అర్థం కాలేదు.

పొయ్యి ఊదడానికి మీ ఇంట్లో ఆడపిల్లలు లేరా? అన్నది టీచరు నవ్వుతూ. ఇంకా ఏమి పనులు చేస్తావు ఇంట్లో? అన్నది.

స్వెట్టర్లు అల్లుతాను, లేసు దిండు కవర్లు అల్లుతాను అన్నాను.

మళ్ళీ క్లాసంతా నవ్వారు. టీచరు నవ్వుతూనే కూర్చో అన్నది. ఆమె దగ్గరగా వెళ్తుంటే నిజంగా నీకు లేసు అల్లడం వచ్చా? అన్నది. నేను తల ఊపాను.

ఆ సాయంకాలం ఏడ్పు ముఖంతో ఇంటికి వెళ్తే ఏంటిరా? అలా ఉన్నావు? అన్నది అమ్మ.

నాతో ఆడవాళ్ళపనులు ఎందుకు చేయిస్తున్నావు? అన్నాను.

తర్వాత క్లాసులో జరిగిన సంగతంతా మధ్య మధ్యలో దుఃఖపడుతూ చెప్పాను.

అమ్మ కొంచెం ఆలోచించి - మీ టీచర్లు ఇకమీదట నిన్ను చాలా ప్రేమగా చూస్తారు నాయనా! అన్నది. నిజంగానే ఆ స్కూల్లో టీచర్లు అందరూ ప్రేమగా పలకరింపుగా చూచేవారు.

లూథరన్ చర్చిలో ఏదో పండుగ రోజు కొరకు చిన్న నాటిక తయారుచేశారు. అందులో దావీదుగా నన్ను పెట్టారు. చేతికి ఒక వడిశెలను ఇచ్చి ఓ పాట వచనము పాడాలి. సాయంకాలము డ్రామాలో స్టేజిమీదకు వచ్చి నిలుచుని ఎదురుగా ముందు వరుసలో కూర్చున్న కమలమ్మ టీచర్‌ని పిలచి - టీచర్! దీంట్లో రాయిలేదు అన్నాను. అందరు పెద్దగా నవ్వారు. టీచరు మెట్లు ఎక్కి వచ్చి -

అందులో రాయి ఇప్పుడు పెట్టకూడదు. ముందు నువ్వు పాట పాడు! అన్నది. నా చేతిలో ఉన్నది యెహోవా నీవిచ్చిన వడిశెలను అని వచనము తప్పులేకుండా పాడాను . అప్పటినుండి నన్ను శ్యామ్ అనకుండా దావీదు అని పిలిచేవారు.

సామర్లకోటనుండి కాకినాడ పద్నాలుగు కిలోమీటర్లు. ఓ రోజు సైకిల్ మీద వెనక నన్ను కూర్చుండబెట్టుకొని ముందు తమ్ముడ్ని కూర్చోబెట్టుకొని కాకినాడ బయలుదేరాడు మా నాన్న . ఎందుకు కాకినాడ వెళ్తున్నామో నాకు తెలియదు. మధ్యలో ఒక ఊరు వచ్చింది. జనం రోడ్డుమీద నిలుచున్నారు. చాలామంది ఉన్నారు. సైకిల్ సడన్‌గా ఆగింది. నేను అమ్మో అని అరిచాను. నా కుడికాలు వెనుక చక్రములో ఇరుక్కొని పోయింది. నాన్న సైకిల్ దిగి నా కాలు బయటకు తీశాడు. గిలక క్రింద మడిమ వరకు చర్మం పూర్తిగా లేచిపోయింది. అక్కడ డాక్టరు దగ్గర కట్టు కట్టించుకొని వెనక్కి వచ్చాము. వారం రోజులు బడికి వెళ్ళలేదు.

అప్పుడే నాకు ఓ చెల్లెలు పుట్టింది. తర్వాత ఎండాకాలం సెలవలలో మా అమ్మగారి ఊరు రేపల్లె వెళ్ళాము.

తిరిగి వచ్చిన తర్వాత చిన్నక్కను, నన్ను ఓ మాస్టారు ఇంటికి ప్రైవేటుకు పంపించాడు. రోజు ఒక కిలోమీటరు నడచి వెళ్ళేవారము. హైస్కూలులో ఆరవ తరగతిలో చేర్చడానికి పరీక్ష వ్రాయాలని ప్రైవేటు చెప్పిస్తున్నాడు. ఓ రోజు మాస్టారు మాకు లెక్కలు చెబుతూ ఇంట్లోకి వెళుతూ దారిలో చాపమీద తన భార్య చీర చెంగు గాలికి ఆయనను తాకిందంట. ఆయన ఇంట్లోకి వెళ్ళకుండా వెనక్కు వచ్చి నేను అంటుపడ్డాను. మీరు మీ ఇంటికి వెళ్ళండి అన్నాడు.

పరీక్షలలో ఏమి వ్రాశామో నాకు తెలియదు కాని మొత్తానికి గవర్నమెంటు హైస్కూలులో ఆరవ తరగతి (ఫస్టుఫారం) చేరాము. సామర్లకోటలో దానియేలు అన్న – మా ఇంటికి వచ్చి పిల్లలను కూర్చోబెట్టుకొని సాయంకాలం కొంచెం వాక్యము చెప్పి ప్రార్ధన చేసి వెళ్ళేవాడు. అంతకుముందు మా ఇంట్లో ప్రార్ధన పెట్టడం నాకు తెలియదు. ఆదివారం పూట ఉదయం నన్ను వెంటబెట్టుకొని ప్రక్కనున్న పల్లెటూరిలోకి తీసుకొని వెళ్ళి ప్రార్ధన పెట్టేవాడు. అప్పుడు నేను కూడా సేవకుడయ్యానని ఫీలింగ్.

మా ఇంటికి ఎదురుగా సాయిబుల సమాధుల తోట. కుడిప్రక్కన హిందువుల దేవాలయ ప్రాంగణము. కుడిప్రక్కన కొంచెం ఎడమగా బాప్టీస్టు చర్చి. దానియేలన్న నన్ను చర్చికి తీసుకొని వెళ్ళాడు. ఆ పాస్టరుగారు నల్లగా నలభై ఐదు సంవత్సరాల వయస్సులో పూర్తిగా నల్లని బట్టతల, చొక్కా పాంటులోపల వేసి ప్రసంగం చేశాడు. ఆరాధన ముగిసిన తర్వాత నేను ఒక్కడినే చర్చి కాంపౌండు చిన్న గేటు వద్దకు వచ్చాను. నా వెనకాల పాస్టరు ఒక్కడే నడిచి వస్తున్నాడు. నేను నిలుచున్నాను. ఇంతలో ముగ్గురు పెద్దవాళ్ళు చేతిలో బలమైన కర్రలతో గబగబ పాస్టరు తలమీద బలంగా కొట్టసాగారు. పాస్టరు క్రింద పడిపోయాడు. తలంతా రక్తమయమైంది. ఆ కొడుతున్నవారు కొట్టడం ఆపి వెళ్ళిపోయారు. జనం చుట్టుమూగారు. నేను ఇంటికి పరుగెత్తాను.అప్పుడు నా వయస్సు ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికి ఓ పాస్టరుగారిని బట్టతలమీద కర్రలతో కొట్టడం, రక్తం బయటకు రావడం నా హృదయములో నిలిచిపోయింది.

రేపల్లెలో పూర్ణయ్య స్కూలులో ఏడో తరగతిలో చేర్పించారు. ఇంటర్‌వెల్‌లో దప్పిక అయితే ప్రక్కనే ఉన్న ఇంటికి వెళ్తే నీళ్ళు దోసిటిలో పోస్తుంటే నోటితో అంటించుకొని త్రాగాలి. అక్కడ ఉన్న వాళ్ళంతా చాకలివాళ్ళు. ఓ రోజు మంచినీళ్ళకి ఓ ఇంటికి వెళితే మీరేమిట్లు అన్నది. ఒకామె ఇత్తడి చెంబుతో నీళ్ళు తెచ్చి చేతిలో నీళ్ళు పోస్తుందేమో. నా చొక్కా తడిసిపోకుండా ఉండాలంటే ఏమిచెయ్యాలి అని ఆలోచించి – చాకలి అన్నాను భయపడుతూ. ఆమె చెంబు చేతికిచ్చింది. నీళ్ళు త్రాగి చెంబు అక్కడ పెట్టి పరుగెత్తాను. మళ్ళీ ఎప్పుడు ఆ ఇంటికి మంచినీళ్ళకు వెళ్ళలేదు.

# పరలోకము - నరకము



- ఒంగోలు కబాడిపాలెంలోని జాలాది అన్నమ్మ జోసఫ్‌గారిచే పంపబడినది.

**నరకము:** అలానే ఆ ఇద్దరు దూతలు నన్ను నరకమును దర్శించడానికి తీసుకొనివెళ్ళారు. నరకమును చూడగానే నేను పెద్దగా అరిచాను– ఓ చాలా పెద్దది ఓ చాలా పెద్దది అని. నరకము భూమికంటే వెయ్యిరెట్లు పెద్దదిగా ఉంది. కొంత చిక్కటి ఎరుపుగాను కొంత చిమ్మచీకటిగాను ఉన్నది. నేను దూతలను ఆ విషయమై అడిగినపుడు – గంధకము కాలుతూ ఎరుపుగా మండుతూ కొంతభాగము, మిగిలినది చిమ్మచీకటి గల ప్రాంతముగా కొంతభాగము. రెండు రీతులుగా మనుష్యులు శ్రమపొందుతురు అని చెప్పారు.

లోకములో ఎన్నో చర్చీలు ఎంతోమంది మనుష్యులతో నిండిపోతున్నా కూడా వారంతా నిజమైన క్రైస్తవులు కారు అని దూత చెప్పింది. వారు చర్చికి హాజరయ్యే వారు మాత్రమే. నిజమైన క్రైస్తవులు పరలోకము, నరకము ఉన్నదని నమ్మి జాగ్రత్తగా భక్తి చేసేవారే. అందరిలో వెయ్యి మందిలో ఒక్కరు మాత్రమే పరలోకంలో ప్రవేశిస్తున్నారు. మిగిలినవారు పాతాళంలో కళ్ళు తెరుస్తున్నారు. (మత్తయి 7:14) అని దూత చెప్పింది.

నేనైతే ఒక పాస్టర్‌ను, మరియు వాక్యము మంచిగా ప్రకటించే నేర్పుగలవాడను. మంచి దైవ సంబంధ వాక్యము చెప్పుటలో శిక్షణ పొందినవాడను. అయినా సరే నరకము, పరలోకము ఉన్నదని నమ్మేవాడ్ని కాను. అందుకే మీ అందరికి నేను వ్రాస్తున్నాను. మీరు క్రైస్తవులము అని భావించినాసరే దేవుని వాక్యానుసారముగా నమ్మి జీవించక పోతే మీకు నరకమే గతి, జాగ్రత్తపడండి.

భయంకరమైన వేడిమి, పొగలు, సెగ, నరకంలో నేను చూశాను. దానిని ఎవరూ భరించలేరు.

1. అగ్నిజ్వాలల యాతన (లూకా 16:24)
2. వారు దాహముతో అల్లాడుట
3. నీటికొరకు అంగలార్చేవారు (జెకర్యా 9:11)

ఆ నరకము శాశ్వతము. అనేకులు క్రైస్తవులము అనుకుంటారు గాని వారి ఇష్టం వచ్చినట్లుగా జీవిస్తారు. మొదటి తరగతికి చెందినవారు వారి సొంత కుటుంబము లకు సువార్తను అందించనివారు ఇక్కడ అనేకులు అవిశ్వాసులు.

రెండవ తరగతికి చెందినవారు యేసుప్రభువును నమ్మినవారే కానీ వారి పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడని వారు. మనము పశ్చాత్తాపపడి ప్రభువు యొద్ద ఒప్పుకోవాలి. విరిగి నలిగిన హృదయముతో మనము పశ్చాత్తాపపడాలి అని దూత తెలియజెప్పినాడు.

నేను ఎంతోమంది పాస్టర్స్‌ను, సంఘపెద్దలను, భక్తిపరులుగా భూమిమీద ఎంచబడినవారిని నాకు తెలిసిన అనేకులను నేను నరకములో చూశాను. వీరంతా పరలోకంలో ప్రభువుతో ఉన్నారు అని నేను భావించాను అని దూతతో అన్నప్పుడు దూత నాతో ఈలాగున అన్నది. పాస్టర్ యాంగ్‌యు, ఒకవ్యక్తి నిజమైన భక్తిపరుడుగా పైకి కనిపించవచ్చునుగాని, దేవుడు హృదయమును ఎరుగును (యిర్మియా 17:27). వారు ఆదివారమును పరిశుద్ధముగా ఆరాధించలేదు. వారిలో అనేకులు పాస్టర్స్‌ను విమర్శించే వారు. కీర్తన 105:15, సంఖ్యా. 12:8,9. వారు దశమ భాగమును సరిగా ఇవ్వలేదు (మలాకీ 3:9) వారు ప్రార్థించే వారు కాదు. వారు వాక్యమును సరిగా భరించలేదు యెహెజ్కేలు 33:6. వీరిలో అనేకులు పాస్టర్స్‌ను కష్టపెట్టిన వారు. పాస్టర్‌గారి విషయములలో తలదూర్చి, తిరుగుబాటు చేసినవారు అని నాతో దూత చెప్పినాడు.

ఆ తర్వాత క్రైస్తవులను హింసించిన ఒక కొరియా రాజును, అక్కడ చూశాను. అలానే క్రైస్తవులను హింసించిన రాజకుమారుని భయంకరమైన అగ్ని మధ్యలో చూశాను.

అలానే హిట్లర్‌ను, స్టాలిన్‌ను, మాజోడాంగ్‌ను, సినిమాహీరోను, పాస్టర్ కాంగ్ అనేవారిని నరకంలో చూశాను.

ఆ తర్వాత భయంకరమైన చిమ్మ చీకటిలో కోటానుకోట్లమంది దిగంబరులను చూశాను. వారి దేహముల మీద పురుగులు కదలాడుచున్నాయి. వారి దేహమంతా పురుగులే. వారు పండ్లుకొరుకుచూ వాటిని

తోలివేయాలని చూస్తున్నారు. కానీ అవి పుట్టుకువస్తూనే ఉన్నాయి. వారి దేహముల మీద వీరంతా తమ సహోదరుల మీద కోపపడుతూ, దూషిస్తూ (మత్తయి 5:22) ఒకనినొకరు విమర్శించుకున్నవారు.

ఇంక కొందరు అయితే దెయ్యముల చేత తమ కడుపులలో పొడవబడుచూ బాధ ననుభవిస్తూ ఉన్నారు. వీరిని గురించి నేను దూతలను అడిగినపుడు వీరంతా ఇండ్లు, ఉద్యోగములు, మంచిస్థితిని కలిగి దేవుని కొరకు యేమియు చేయనివారు అని చెప్పబడింది. వారు ఎంతో లోభులుగా, ఎవరికి ఏ విధమైన సహాయము చేయనివారని తెలియబడింది. బీదల కొరకు ఏది చేయకుండా సుఖవంత మైన జీవితము జీవిస్తూ వీరు స్వార్ధముతో కొనసాగినవారు అని దూత చెప్పినాడు. (సామెతలు 28:27)

ఆ తర్వాత శిరస్సులు రంపముతో కోయబడుతూ ఉన్నవారి ఆత్మలను చూశాను. తర్వాత దూత ద్వారా చెప్పబడినది ఏమిటంటే... మెదడు మంచి విషయాలని తలంచడానికి ఇవ్వబడినది. కానీ వారు ఆ మెదడుతో మంచి ఆలోచనలు ఆలోచించకుండా కామ సంబంధమైన తలంపులతో వ్యభిచార తలంపులతో పాపమును జరిగించినారు కనుక వారికి ఆ శిక్ష విధించబడినది అని (మత్తయి 5:28)

ఆ తర్వాత కొందరు ముక్కలు ముక్కలుగా చేధించబడుతూ ఉన్నారు. దూత చెప్పినమాట - వీరు వాక్యము తెలిసికూడా ఏ విధముగా దేవుని కొరకు ప్రయాసపడకుండా దేవుని డబ్బును అన్యాక్రాంతం చేసినవారు అని.

భయంకరముగా దెయ్యములచేత బాధించ బడుచున్న సంఘపెద్దలను చూచాను. దెయ్యములు వారి నాలుకలలో రంధ్రము చేసి ఒకరి నోటిలో నుండి మరొకరి నాలుకలలోకి వైర్లు పంపి బాధిస్తూ ఉన్నాయి.

వారు నాలుగు రకములైన దోషములు చేసినారని తెలుపబడింది. వారి నోటి మాటలతో సంఘకాపరిని విమర్శించడం, సంఘకాపరికి విరోధముగా మాట్లాడడం, సంఘకాపరికి విరోధముగా గోతులు త్రవ్వి, తిరుగబడడం యాకోబు 3:6, మత్తయి 12:37. అలాంటివారు బహుగా పశ్చాత్తాపపడాలని కోరుకుంటున్నాను. వీరు దేవుని సేవకు ఎంతగానో అడ్డుబండలుగా ఉంటూ, మందిరములో అనేకులను సేవకులకు విరోధముగా రేపుతూ, కుటుంబము లకు, సంఘములోని వారికందరిని పరలోక మార్గములో నడువకుండా నష్టపెట్టినవారు.

ఆ తర్వాత వివాహము లేకుండా అక్రమముగా పాపములో జీవిస్తూ దాని ఫలితముగా గర్భస్రావములు చేయించుకొని నరకములో శ్రమపుడుతున్న అనేకులను చూచాను. ఆ స్త్రీ , పురుషులను దెయ్యములు ఈటెతో పొట్టలో పొడుస్తూ ఉన్నాయి. వారు భూలోకములో పశ్చాత్తాపపడక పోవడం వల్ల ఇక్కడ శ్రమను అనుభవిస్తున్నారు.

వేరొక స్థలములో, పెదవులను నోటిని కూరగాయలు, మాంసము తరిగిన రీతిలో ముక్కలు చేయబడుతూ ఉన్న దృశ్యం చూచాను. వీరంతా తమ తల్లిదండ్రులను దూషిస్తూ, కోడళ్ళు, అల్లుళ్ళు తమవారిని విపరీతముగా మాటలతో దూషించినవారు. వారు నోటితో పాపము చేసినారు కనుక వారి పెదవులు ఆలాగున కత్తిరించ బడుతూ ఉన్నాయి.

సహోదరులారా! మన మరణం ఎప్పుడు ఆసన్నమవుతుందో మనకు తలియదు. పరలోకమునకే వెళ్ళడానికి ప్రయత్నించండి. మీరు చేయవలసిందల్లా ఒకరి నొకరు క్షమించుకోండి. దినం యావత్తు అనుకూలత దొరికినప్పుడల్లా మీరు పశ్చాత్తాపపడుతూ ఉండండి.

చదువబడిన ఈ విషయములు మర్చిపోవద్దు. దినదినం జ్ఞాపకం చేసుకుంటూ, పరిశుద్ధులుగా జీవించండి. ఆదివారములను పరిశుద్ధముగా ఆచరించండి. ఎక్కువ ప్రార్ధనలో గడపండి. తెల్లవారుజామున ప్రార్ధించుచు, ఆత్మల సంపాదన కొరకు ప్రయాసపడుతూ, దశమభాగము కృతజ్ఞతార్పణ ఇస్తూ, ఈ లోకసంబంధ క్రియలను విసర్జించి పరలోక మార్గములో ముందుకు సాగండి. శక్తి మంతుడైన ప్రభువు నామములో మిమ్మును దీవిస్తున్నాను.

**- పార్క్ యాంగ్‌యు**

# యవ్వనస్తుడైన జార్ చక్రవర్తి

– లియో టాల్‌స్టాయ్

యవ్వనస్తుడైన జార్ ఇప్పుడే పట్టాభిషేకము నొందాడు. గత అయిదు వారాలుగా పట్టాభిషక్తులైన రాజులవలెనే ఆయన చాలా శ్రమించసాగాడు. వచ్చిన రిపోర్టులను కాగితాల మీద సంతకము చేయడం, విదేశ రాయబారులతో మాట్లాడడం, ఇంకా ఇంకా అనేకులతో చాలా విషయాలు చర్చించడంతోనే ఎక్కువ సమయమంతా గడిచిపోయింది. అతను చాలా అలసిపోయాడు. చాలా దూర ప్రయాణం ఎండలో నడిచివచ్చిన బాటసారి గ్లాసునీళ్ళ కోసం తపించి నట్లుగా ఒకరోజు విశ్రాంతికొరకు అతను తపించిపోయాడు. అదీకాక అతనికి ఒక నెల రోజులక్రితమే అందమైన తెలివి గలిగిన అమ్మాయితో వివాహము జరిగినది.

క్రిస్‌మస్ రోజులైనందున ఆ సాయంకాలం నిద్ర వస్తుంది. గత రెండు రోజులుగా ప్రతిరోజు రోజుకు రెండు గంటలు మాత్రమే నిద్రపోయాడు. అంతపని భారముగా ఉండినది. ఆ రెండు రోజులలో చాలామంది అధికారులు వారి బాధ్యతగల పరిపాలనలో రాజుగారి సంతకము కొరకు వేచియున్నారు. వారిలో ముగ్గురు ముఖ్యులు.

మొదటిగా విదేశీ వస్తువుల మీద డిర్యాట్ పెంచడము, అందువలన ప్రభువు ఖజానాకు చాలా ఆదాయము పెరుగుతుంది. తర్వాత పల్లెటూళ్ళలో కూడా సారాయి అంగళ్ళు తెరిచే గవర్నమెంటు ఆర్డరుమీద సంతకము చేశాడు. అందువలన కొన్ని వేల వేలు ఆదాయం వస్తుంది. మూడవదిగా బంగారు ఆభరణాలపై రాయితీ వడ్డీరేట్లు పెంచాడు. తర్వాత సైన్యములోనికి క్రొత్త సిపాయిలను తీసుకోవడం, వీరు మరి ముఖ్యముగా దేశ సరిహద్దులలో పాదచారులను విచ్చలవిడిగా తిరుగకుండా దేశభద్రతకు వారికి ఎంతో విలువైన సందేశాలను జారీచేశాడు. ఒకసారి భోజనసమయములో నాటి గవర్నమెంటు ఆర్డరును సరిచేసే విధంగా మాట్లాడాడు. ఆ విధంగా భోజన సమయంలో కూడా అలిసిపోయాడు.

పెద్దగా ఆవులించి తన గదిలోకి వెళ్ళాడు. తను ధరించిన రాజచిహ్నాలన్ని తీసివేసి పైన ధరించిన రాజ వస్త్రములను తీసి ప్రక్కన పెట్టి సోఫాలో వెళ్ళకిలా కూర్చుని తన భార్యకోసం ఎదురుచూచాడు. ఆమె భోజనశాల నుండి ఇంకా రాలేదు. ఇప్పుడు కొంచెం ఊరట కలిగినట్లని పించింది. కాళ్ళు ముందుకు చాపి తల వెనక్కి వాల్చి కండ్లు మూసుకున్నాడు. మత్తుగా ఎదురుగా ఉన్న పటాన్ని చూస్తూ సంతోషంగా కండ్లు మూసుకున్నాడు. తనకు ఎన్నడు లేనంత మత్తు ఆవరించింది. ఇప్పుడు తన భార్య వస్తే నేను నిద్రపోతున్నట్లుగా ఆమె చూడకూడదు అనుకొంటూ కుడిచేతిని తన చెంప క్రింద పెట్టుకొని తల ప్రక్కకు ఆన్చి కూర్చున్నాడు.

తర్వాత మనందరికి జరిగినట్లుగానే అతనికి జరిగింది. అతనికి తెలియకుండానే అతడు నిద్రపోయాడు. అతనికి ఇష్టం ఉన్నా లేకున్నా గాఢనిద్రలోకి వెళ్ళిపోయాడు. చచ్చిపోయినట్లుగా అనిపించే నిద్ర అది. అలా ఎంతసేపు నిద్రించాడో అతనికి తెలియదు. అంతలో అకస్మాత్తుగా ఓ మెత్తని చేయి అతని భుజమును మెల్లగా తట్టి లేపింది. నా భార్య వచ్చింది. ఔను నా భార్యే అనుకుంటూ కండ్లు తెరిచాడు. కండ్లు బాగా తెరిచాడు. వచ్చినది అతని భార్య కాదు. కాని ఎవరో ఓ చక్కని యవ్వనస్తుడు. ఇంతకుముందు అతనిని ఎన్నడూ చూడకపోయినా బాగా పరిచయము ఉన్న వ్యక్తి వలె కనిపించడమే కాక అతనంటే ఇష్టం కలిగింది. తనను తను నమ్ముకొనిన విధముగానే ఆ వ్యక్తిని నమ్మగలిగాడు. తన భార్యకొరకు చూస్తుంటే అంతకు ముందెన్నడు చూడని వ్యక్తి వచ్చాడు. అతను వచ్చినందున విసుకు కలుగలేదు కాని, అతను ఇప్పుడు ఇక్కడికి రావడం చాలా సాధారణమైన విషయము అనే భావన కలిగింది.

నాతోరా అన్నాడు ఆ అపరిచితుడు. సరే పద అన్నాడు యువరాజు. ఎక్కడికి వెళ్ళాలో ఎటువెళ్ళాలో కూడా తెలియకుండానే. అతనికి లోబడడమే తన బాధ్యత అన్నట్లుగా చూస్తూ – మనం ఎటువెళ్తాము? అన్నాడు.

“ఈవిధముగా” అంటూ రాజు తలమీద తన చేతిని ఉంచాడు. కొంచెంసేపు రాజు జ్ఞానము కోల్పోయినట్లని పించింది. అలా ఎంతసేపు ఉన్నాడో తెలియదు కాని మతి స్థిమితములోనికి వచ్చినపుడు తను ఎన్నడు ఎరుగని ప్రదేశములో ఉన్నాడు. మొట్టమొదటిగా బలమైన దుర్వాసన

వచ్చే ప్రదేశముగా అనిపించింది. రెండు బలహీనమైన దీపములతో వెలిగించబడిన విశాలమైన మార్గములో నిలుచున్నట్లుగా గ్రహించాడు. ఆ దారికి ఒక ప్రక్కన పొడవైన గోడ కట్టబడి ఆ గోడలో బలమైన ఇనుప తీగలు బిగించిన కిటికీలు ఉన్నవి. మరో ప్రక్కన బలమైన తాళాలు వేయబడిన తలుపులు ఉన్నాయి. ఆ రహదారిలో గోడకి ఆనుకొని ఉన్న ఓ సిపాయి కనిపించాడు. అతను నిద్రపోతున్నాడు. ఆ తలుపుకి అవతల చాలామంది మనుష్యులు మాట్లాడుకుంటున్న శబ్దం వినవచ్చింది. ఈ అపరిచిత వ్యక్తి రాజు భుజము మీద చేయివేసి మెల్లగా ముందుకు నెట్టాడు. రాజు మారుమాట్లాడకుండా మొదటి తలుపు వద్దకు నడిచాడు.

అంతలో నిద్రపోతున్న సిపాయి మేల్కొని పెద్దగా ఆవులించి నిలుచున్నాడు. కాని తను కాని, ఆ అపరిచితుడు కాని అక్కడ ఉన్న ధ్యాసే అతనికి లేదు. తనను మరలా మెత్తగా ముందుకు నెట్టినపుడు తలుపు సందు దగ్గరగా వచ్చి లోనికి చూడసాగాడు. అప్పుడు ఆ దుర్వాసన మరలా ఎక్కువయింది. కాని తనను ముందుకు నెట్టుతున్న చేయి తనను ఇంకా ముందుకు త్రోసింది. ఆ తలుపు రంధ్రము దగ్గర కన్నుపెట్టి లోనికి చూసినప్పుడు ఆ దుర్వాసన భరించ లేకుండినది. లోపల పది అడుగుల పొడవు ఆరు అడుగుల వెడల్పు గదిలో కొందరు సూట్లు వేసుకొని కొందరు బూట్లు వేసుకొని కొందరు చెప్పులు కూడా లేకుండా ఉన్నారు. వారంతా ఆ గదిలో అటు ఇటు అలుపులేకుండా తిరుగుతున్నారు. దాదాపు ఇరవై మంది రకరకాలవాళ్ళు ఈ చివరినుండి ఆ చివరి వరకు నడుస్తున్నారే కాని ఒకరినొకరు పలుకరించుకోవడం లేదు.

ఇటువంటి దృశ్యము తను ఒక జంతు ప్రదర్శన శాలలో ఒక పులి వీరి వలెనే తన బోనులో అటు ఇటు నడవటం చూశాడు. వారిలో ఒక యవ్వనస్తుడు చాలా అందమైన వెంట్రుకలతో ఉన్నా ముఖం క్రూరంగా ఉంది. మరియొకడు యూదుడు. మరొకడు ముసలివాడు – బట్టతల, పెద్దగడ్డం రింగులు కట్టివున్నది. నాల్గవవాడు చాలా లావుగా బలంగా ఉన్నాడు. అయిదవవాడు పద్నాలుగు ఏండ్ల కుర్రాడు. ఆరవవాడు సన్నగా నల్లగా ఉన్నాడు. తనలో తాను మాట్లాడుకుంటూ తిరగుతున్నాడు. ఈ ఆరుగురు చాలా వేగంగా తిరుగుతూ ఉండడం ఆ రంధ్రంలో నుండి రాజు చూచాడు. ఇది ఓ కారాగారం. నిజంగా వారిని చూస్తే చాలా జాలి కలుగుతుంది. కాని మనం ఏమి చెయ్యలేము. ఈ స్థితికి కారణం వారే కదా! అనుకున్నాడు. ఈ భావన తనకు కలుగగానే ఆ అపరిచితుడు మాట్లాడుతూ – ఇక్కడ ఉన్నవారందరూ చెరలో ఉండడానికి నీ పేరు మీదనే ఆజ్ఞాపించబడింది. ఇదంతా మానవుని తెలివితేటల విచక్షణ జ్ఞానముతో జరిగింది. వీరు ఇక్కడ చెరలో ఉంచబడిన వారు నీకంటే నీ న్యాయాధిపతుల కంటె మంచి జీవితము గలవారే. నీ ఎదురుగా ఉన్న అందమైన యవ్వనస్తుడు ఒక హంతకుడు. నీ క్రింద పనిచేసే చాలామంది సైనికులు ఎంతమంది ప్రాణాలు నీ పేరు మీద బలిగొన్నారో వారికంటే ఇతను చాలామేలు అని నేను అంటున్నాను. అతని ప్రక్కన ఉన్నవాడు గుఱ్ఱాల దొంగ. మరొకడు ఒక వ్యాపారిని దోచుకొని అతని చంపాడు. అతని ప్రక్కన ఉన్న యూదుడు దొంగ. గుంపు దొంగలలో ఒకడు. ఆ కనబడుతున్నవాడు గుఱ్ఱాల దొంగ. ఇతరులతో పోలిస్తే అంత హానికరుడు కాడు. అటు చూడు అన్నాడు ఆ అపరిచితుడు.

వెంటనే రాజు ఓ పెద్ద మైదానంలో ఉన్నాడు. అక్కడ ఉర్లగడ్డ పొలాలలో నుండి ఉర్లగడ్డలు బయటకు తీయబడి రాశిగా పోసివున్నాయి. కొంచెం దూరంలో తాటాకు కప్పబడిన ఇండ్లు ఉన్న చిన్న గ్రామము కనబడుతుంది. మనుష్య సంచారమెక్కడ ఏమీ కనిపంచలేదు. ఈ ప్రదేశము రాజుగారి రాజ్యానికి సరిహద్దు గ్రామము. సరిహద్దు వద్ద ఒకే ఒక నల్లనివ్యక్తి తన భుజానికి తుపాకి తగిలించుకొని నిలుచున్నాడు. అతని కాళ్ళ వద్ద ఒక కుక్క ఉన్నది. రాజు ప్రక్కనే ఒక రష్యా సిపాయి తుపాకి భుజానికి తగిలించుకొని నిలుచున్నాడు. అతనికి రాజు అక్కడ ఉన్న స్పర్శ లేదు. ఆ నాయకుని చూస్తూ – మనం ఇప్పుడు ఎక్కడున్నాము అని రాజు అడిగాడు. రష్యా సరిహద్దులలో అన్నాడు అతను.

ఆకస్మికముగా తుపాకి పేలిన శబ్దం వినిపించింది. రష్యా సైనికుడు తుపాకి పేలిన వైపు చూసి తన భుజానికి ఉన్న తుపాకి తీసి దూరంలో పరుగెడుతున్న ఇద్దరు వ్యక్తులకు గురిపెట్టి – ఆగండి, లేకుంటే కాల్చేస్తాను అని అరిచాడు. పరుగెడుతున్న ఇద్దరిలో ఒకడు తల త్రిప్పి బూతు మాటలు పలుకుతూ పరుగెడుతున్నాడు.

ఆ సైనికుడు తుపాకి పైకి ఎత్తి ఒక అడుగు ముందుకు వేసి పరుగెడుతున్నవానిని కాల్చాడు. వారిలో ఒకడు రెండు అడుగులు ముందుకు వెళ్ళి నేలమీదకు వంగి కొంచెం దూరం నేలమీద ప్రాకి గమ్మున తలవాల్చాడు. ముందు పరుగెడుతున్న మరియొకడు పడిపోయినవాడ్ని చూసి – ఒక్క క్షణం ఆగి మరలా పరుగెడుతూ వెళ్ళి పోయాడు. ఇదంతా ఏమిటి? అన్నాడు రాజు. ఆ అపరిచితునితో మన సరిహద్దులను కావలి కాచే సైనికులు వారి బాధ్యత నెరవేర్చారు అన్నాడు. అయితే అతను నిజంగా చనిపోయాడా? అని అడిగాడు రాజు.

ఆ అపరిచితుడు తన చేతిని రాజు తలమీద ఉంచాడు. ఇప్పుడు వారిరువురు ఒక కస్టమ్స్ ఆఫీసులో ఉన్నారు. చనిపోయిన ఆ వ్యక్తి యొక్క మృతదేహము ఆ ఆఫీసులో నేలమీద పెట్టబడి ఉన్నది. అతని ప్రక్కలో తుపాకి గుండు దూసుకొనిపోయి అతని చొక్కా ప్యాంటు రక్తంతో తడిచివున్నాయి. ఒక స్త్రీ – అతని భార్య గోడకి ఆనుకొని కన్నీళ్ళు కారుస్తున్నది. 12 సంవత్సరాల కుమార్తె దీనంగా తల్లి ప్రక్కన నిలుచుని అక్కడున్న ఆఫీసర్లను భయంగా చూస్తున్నది. 8సం॥ల బాలుడు క్రింద పడివున్న తండ్రి దేహాన్ని చూస్తూ ఉన్నాడు. తలుపు తెరచుకున్నది. ఒక డాక్టరు. ఒక ఆఫీసరు, ఒక గుమస్తా లోనికి వచ్చారు. వారి వెనుక ఒక సైనికుడు వచ్చాడు. క్రింద పడివున్న శవాన్ని చూడగానే అతను నిశ్చేష్టు డయ్యాడు.

ఈ వ్యక్తేనా సరిహద్దు దాటి పరుగెత్తినది అని ఆఫీసరు సైనికుని అడిగాడు. ఆ సైనికుడు ఒణికిపోతూ – ఔనండీ! అన్నాడు. ఆ ఆఫీసరు కాగితాలమీద ఏదో వ్రాసుకొని ప్రక్కగా నడిచాడు. ఒక గదిలో ఒక ముసలివాడు, ఒక బాలుడు బ్రాంది తాగుతున్నారు. ఒక యూదుడు చేతిలో రూపాయినోట్లు చేత్తో పట్టుకొని బేరము సాగిస్తున్నాడు.

నీవు చాలా తేలికగా డబ్బు సంపాదించావు అన్నాడు. మరి ఇందులో ఎంత కష్టమున్నదో మీకు తెలుసా?

ఇదంతా చూస్తున్న రాజు ఇది భయంకరమే కాని తప్పదు అన్నాడు. ఆ అపరిచితుడు తన చేతిని రాజు తలమీద ఉంచాడు. ఇప్పుడు ఒక గదిలో బలహీనంగా వెలుగుతున్న దీపకాంతిలో ఓ స్త్రీ కుట్టుమిషన్ మీద గుడ్డలు కుడుతుంది. ఒక బాలుడు బల్లకానుకొని నిలుచున్నాడు. తండ్రి కూతుళ్ళు ఇద్దరు గదిలో ప్రవేశించారు.

నీవు పల్లెలలో కూడా సారాయి అమ్మడానికి కాగితాల మీద సంతకము చేశావుగా అన్నాడు రాజుతో.

ఔను అన్నాడు రాజు. వీరు ఎక్కువ కాలం జీవించరు అన్నాడు అపరిచితుడు. ఇప్పుడేమయింది అన్నాడు రాజు. వీళ్ళు ఎప్పుడు త్రాగుతూనే ఉన్నారు. ఈ పిల్లవాడికి తొమ్మిది సంవత్సరాలు లేవు. కాని ఎప్పుడు తాగుతూనే ఉన్నాడు అన్నాడు ఇంటి యజమాని. ఇంట్లో అందరు త్రాగుతూనే ఉన్నారు అన్నది ఓ చిన్న అమ్మాయి. ఇది సారాయి అంగళ్ళ పల్లెలలో ఎక్కడ పడితే అక్కడ పెట్టినందువలన ఎక్కువమంది ప్రతి సంవత్సరం చచ్చిపోతున్నారు అన్నాడు అక్కడున్న ఓ యవ్వనస్తుడు.

ఇక్కడ పెట్టిన సారాయి అంగడి మూసివెయ్య డానికి చట్టము అడ్డువస్తున్నది. అంగటివాడు నాకు చక్రవర్తి లైసెన్సు ఇచ్చాడు. ఈ అంగడి ఎవరు మూసివెయ్యలేరు అని అంటున్నాడు. ఈ గ్రామవాసులు మూడు రోజులుగా త్రాగినవాళ్ళు త్రాగినట్లే ఉన్నారు. ఈ సారాయి విషముతో సమానమైనది. అయినా ఆదాయము కొరకు చక్రవర్తి వీటిని అభివృద్ధి పరచుచున్నారు. దీనివలననే ఇప్పుడు జరిగే దుర్మార్గకార్యాలన్ని జరుగుతున్నాయన్నాడు ఇంటి యజమాని.

మరలా రాజు తలమీద తన చేతిని ఉంచాడు. ఇప్పుడు వారికద్దరు ఒక రైతు ఇంట్లో ఉన్నారు. ఒక యవ్వనస్తుడు ఒక వృద్ధుని ముఖం మీద కొడుతూ కొడుతూ చివరికి ఆ ముసలి వాని గడ్డం పట్టుకున్నాడు. ఆ ముసలివాడు చాలా బలహీనంగా ఉన్నాడు.

నన్ను సైబీరియాకి జైలుకు పంపించినా సరే ఇతనిని నేను చంపేస్తాను అంటున్నాడు ఆ యవ్వనస్తుడు. ఇంతలో బాగా త్రాగిన ఆఫీసర్లు గదిలోనికి వచ్చి ఆ తండ్రిని తప్పించారు. ఆ తండ్రి చెయ్యి ఒకటి విరిగిపోయినది. ఒక యవ్వనస్తురాలు బాగా త్రాగి ఓ రైతుతో సరసమాడుతుంది.

వీళ్ళంతా పశువుల వలె ప్రవర్తిస్తున్నారే అన్నాడు రాజు. మరలా రాజు తలమీద పెట్టినపుడు వారిద్దరు లావుగా ఉండి బట్టనెత్తి కలిగిన ఓ న్యాయాధిపతి ఉన్న కోర్టు రూంలో ఉన్నాడు. ఒక తీర్పు పెద్దగా చదువబడుతుంది. ఓ చినుగు పాతది ధరించిన స్త్రీ నేలమీద కూర్చున్నది. ఎవరో ఆమె వద్దకు వచ్చి లేచి నిలబడు అని అరిచాడు.

ఈ స్త్రీ ఒక కళ్ళంలోని గింజలను దొంగిలించింది. న్యాయము ఆమెకు రెండు నెలలు కారాగార శిక్ష విధిస్తుంది అన్నాడు. తర్వాత కేసు వరస దొంగతనాలు గురించినది. ఈ తీర్పులు చదివిన తర్వాత న్యాయాధిపతి తన గది లోనికి వెళ్ళాడు. ఈ కేసులు పెట్టిన ఆసామి న్యాయాధిపతి గదిలోనికి వెళ్ళి ఆయనను అభినందించాడు.

మరలా రాజు కండ్లు తెరిచినప్పుడు ఒక గ్రామము మధ్యలో ఉన్నారు. అక్కడ ఆకలికి అల్లాడుతున్న చినిగి పోయిన గుడ్డలు ధరించిన ఓ తల్లి, పిల్లలు కనిపించారు.

తరువాత ఆ జైలులో వున్న ఒక వ్యక్తిని కొరడాలతో కొడుతున్నారు. తరువాత ఒక పెద్ద పోలీసు అధికారి లంచం తీసుకుంటున్నాడు. ఒక రాష్ట్ర గవర్నరు తేలికగా డబ్బు సంపాదించే విషయం మరొకరితో రహస్యంగా మాట్లాడుతున్నాడు. పన్నులు ఎగవేసిన వ్యక్తి దగ్గర ఒక అధికారి లంచం తీసుకుంటున్నాడు. మరొక జడ్జిమెంటు హాలులో ఒక వ్యక్తిని కొరడాలతో కొట్టవలసినదిగా తీర్పు వెలువడింది. కొరడాలతో కొట్టడానికి అతనిని తీసుకొని పోతుంటే "నన్ను వదలరా" అని అతను ప్రాదేహపడుతున్నాడు. అలా కుదరదు అంటున్నాడు అధికారి. అతను పెద్దగా ఏడుస్తూ యేసును కొట్టారు. ఆయన శ్రమపడ్డాడు. మమ్ముల్ని కూడా శ్రమపడమని చెప్పాడు అన్నాడు.

తరువాత వరుసగా వచ్చిన సీనులలో ఒక చర్చిలో అల్లర్లు, ఒక చర్చి ఫాదర్ వివాహము చెయ్యడానికి అంగీకరించకపోవడం. రైలు మార్గము వెయ్యడానికి పేదల ఇండ్లు పడగొట్టడం, ఆకలి దప్పులతో సైనికులు మట్టిలోను దుమ్ములోను కూర్చుని ఉన్నారు. బడిపిల్లల పాఠశాలల విషయంలో క్రొత్తచట్టము రావడం, ఒక శిలా విగ్రహము ప్రతిష్టించడం, చర్చిలో ఫాదర్ దొంగతనముగా డబ్బు కాజేయటం, క్రొత్తగా పోలీసులను చేర్చుకోవడం, ఒక వ్యక్తిని ఉరివెయ్యండి మొదలగు సన్నివేశాలు వరుసగా... కనిపించాయి.

తరువాత కోటీశ్వరుడైన వాని కొడుకును సైన్యములో చేరకుండా మినహాయింపు కడు బీద కుటుంబములోని ఒకే ఒక కుమారుని బలవంతంగా సైన్యములో పంపడం, యూనివర్సిటిలోని ఉద్యోగికి సైనికునిగా మినహాయింపు, పేరు వెలసిన వాయిద్యకారుని బలవంతంగా సైన్యంలో చేర్చడం, సైనికుల విపరీతమైన వ్యభిచారపు అలవాట్లు, రోగాలు వృద్ధి అవడం.

తర్వాత సైన్యంలో నుండి పారిపోయిన సైనికుని బంధించడం, తన తల్లిని అవమానపరచిన ఓ ప్రభుత్వోద్యోగిని కొట్టినందుకు ఆ తల్లి కుమారులను అరెస్టు చేసి మరణశిక్ష విధించడం పారిపోయిన ఓ సైనికుని కొరడాలతో కొట్టినపుడు అతను చనిపోవడం, సైనికుల సొమ్మును అపహరించిన ఓ అధికారి ఆగడాలు, ఇదంతా త్రాగుబోతుతనము, వ్యభిచారము, జూదము, అధికారుల ఆగడాలు. సామాన్య ప్రజల సంగతేమిటి – పిల్లలు సగము ఆకలితోనే నకనకలాడిపోతుండుట, దుఃఖము, విచారము, అదే సమయములో మంత్రులు వారి వత్తాసులు అధికమైన సదుపాయాలతో ఇతరులను బీదలను బాధించుట.

అయితే మానవత్వం కలిగిన మనుష్యులు ఎక్కడున్నారు? అన్నాడు రాజు. వారెక్కడ ఉన్నారో నేను చూపిస్తాను అన్నాడు అపరిచితుడు. ఇదిగో ఇక్కడ ఒక స్త్రీ ఒకేగదిలో ఒంటరిగా బంధించబడింది. ఇక్కడ ఓ యవ్వనస్తురాలు సైనికులచే చెరుపబడింది. ఇక్కడ ఒక మనుష్యుడు దెబ్బలవలన కుమిలిపోయి పడివున్నాడు. ఇక్కడ స్త్రీలు కొరడా దెబ్బలచే పడిపోయివున్నారు. ఇంకా చాలామంది ఉన్నారు. వందలవేలమంది మంచి మనుష్యులు జైళ్ళలో మగ్గుతున్నారు. కొందరు పనికిమాలిన చదువు వలన పాడైపోయారు. ఈ విద్యావిధానము వెర్రివెధవలు రూపొందించినవి. పిల్లల మనస్తత్వాలు ఈ చదువుల వలన వారిని మనుష్యులుగా మార్చడంలేదు. ఈ చదువుల వలన సాంఘిక దురాచారాలు పేట్రేగినవి. ఇదంతా గోధుమలను గురుగులుగా మార్చే పద్ధతులు. నేటి సమాజము యవ్వన దశలోనే నాశనమయిపోయింది. ఈ చిన్నవారిని వారి సమాజమును నాశనము చేసినవారు శిక్ష తప్పించుకోలేరు. వీరంతా నీ పేరు మీద నాశనము చేయబడ్డారు. వీరిలో ఏ ఒక్కడు నాశనము అయినా శిక్ష తప్పించుకోలేరు. నీ పేరు మీద దుర్మార్గము జరుగుతున్నది. అయితే వీరందరిమీద నీకు అధికారము ఉన్నది. అయితే నన్ను ఏమిచెయ్యమంటారు? వీరిని ఈవిధంగా కొరడాలతో కొట్టడం, హింసించడం చంపడం నాకిష్టం లేదు కదా! అందరు

క్షేమంగా ఉండాలని నా ఆకాంక్ష. నేనేవిధంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటానో నా ప్రజలు అలానే ఉండాలని భావిస్తాను. నా పేరు మీద జరిగే ఈ దురాగతాలకు నేనే బాధ్యుడనా? నేనేమి చెయ్యాలి? ఈ బాధ్యతలనుండి విడుదల పొందడానికి నేనేమి చెయ్యాలి? వీటన్నిటికి నేను బాధ్యుడనంటే ఒప్పుకోను. వీటిలో వందో భాగమైనా నేనే కారకుడనని తెలిస్తే నన్ను నేను తుపాకీతో కాల్చుకోవడానికి సిద్ధమే. ఈ దుర్మార్గతను నేనేవిధంగా రూపుమాపగలను? ఈ రాజ్యమునకు నేనే పరిపాలకుడను. ఈవిధముగా కొనసాగితే ఇక రాజ్యమే ఉండదు. అలా అయితే నేను ఏమి చెయ్యాలి? నన్ను నేను చంపుకోవాలా? అలా అయితే నేను ఏమి చెయ్యాలి? ఓ దేవుడా! దేవుడా! దేవుడా! నాకు సహాయం చెయ్యి అని పెద్దగా ఏడ్చి నిద్రమేల్కొన్నాడు.

కొంచెం ఆలోచించి ఇదంతా కల అని తెలుసుకొని ఎంతో సంతోషించాడు. కాని అతను మరలా ఆలోచించే కొలది ఇదంతా నిజమేననిపిస్తుంది. తన బాధ్యత ఇందులో చాలా ఉన్నది. తను కలలో చూసింది అంతా యదార్ధమని అనిపించింది. ఈ భావన అతని భార్యను గురించి, తన ఆనందం గురించిన అభిలాషను పూర్తిగా తుడిచివేసింది. తన బాధ్యత ఎంత గొప్పదో అర్ధము అవుతుంది. ఇప్పుడేమి చెయ్యాలి? అని ఆలోచించసాగాడు.

ఈ భారమైన వేదనతో ప్రక్క గదిలోకి నడిచాడు. తన భార్య అలా నిలుచుని ఉన్నది. ఆమెకు ఎదురుగా ఒక పెద్దాయన తన తండ్రి స్నేహితుని సలహాదారుడు ఆమెతో మాట్లాడుతున్నాడు. ఆ యువరాజు నేరుగా ఆ పెద్దాయన వద్దకు వెళ్ళి తనకు వచ్చిన కలను గూర్చి చెప్పాడు. తనకు కలిగిన సందేహాలను అతనిముందుంచాడు.

ఆ పెద్దాయన ఇలా అన్నాడు – నీ భావాలు చాలా ఉన్నతమైనవి. ఎన్నదగినవి. నేను అరమరికలేకుండా మాట్లాడుతాను. క్షమించాలి. నీ బాధ్యతలను గొప్పగా గ్రహించిన దయగల చక్రవర్తిని మొదటిగా నీవు ఊహించినట్లుగా పరిస్థితులు ఇక్కడ లేవు. బీదలుగా ఉన్నవారు పనీపాట చెయ్యక బీదలు అయ్యారు. వారు బీదలుగా ఉండడానికి వారే కారకులు.

తప్పిదము చేసినవారే శిక్షించబడుతుంటారు. ఎప్పుడైనా అమాయకులు శిక్షించబడితే అది ఒక యాక్సిడెంటు అనుకోవాలి. కాక అది దేవుని చిత్తమై ఉండాలి. నీకు ఒకే బాధ్యత ఉన్నది. నీకు ఇవ్వబడిన అధికారమును సక్రముగా ఉపయోగిస్తూ నీ బాధ్యతలను నెరవేర్చాలి. నీ ప్రజలకు మంచి చెయ్యాలనే నీ బావన దేవుడు గమనిస్తున్నాడు. దేవుడు నిన్ను నడిపిస్తాడు. అవసరమైతే నిన్ను క్షమిస్తాడు. నీ అంతట నువ్వు ఏ తప్పు చెయ్యలేదు. కనుక క్షమాపణ ఉన్నది. ఎందుకంటే నీ తండ్రికి దేవుడు మానవాతీత శక్తిని ప్రసాదించాడు.

దీని విషయం నీవేమంటావు? అని తన భార్యని అడిగాడు రాజు. నేను స్వతంత్రమున్న దేశములో పెరిగాను కాబట్టి నా భావాలు మరో రకముగా ఉంటాయి. నీకు వచ్చిన కల విషయం నాకు సంతోషంగా ఉన్నది. నీకు ఉన్నతమైన బాధ్యతలు ఉన్నాయి. ఈ విషయం నేను చాలా ఆందోళన కలిగి ఆలోచించాను. కాబట్టి నీవు ఒక్కడివే భరించలేని భారమంతా కాకపోయినా కొంతైనా ఇతరులమీద మోపవలసియున్నది. నీ దగ్గర అత్యున్నతమైన అధికారము ఉంచుకొని నీ బాధ్యతలన్ని నీ క్రింది వారికి అప్పగించితే మంచిది. ఈ మాటలు ఆమె పలుకగానే వారిమధ్య చాలా వాగ్వివాదము చోటుచేసుకున్నది. వారి మాటలన్ని వింటున్నప్పటికి రాజు హృదయంలో ఇందాక అపరిచితుడు చెప్పిన భావాలు చిన్నగా మాట్లాడసాగాయి. కొంచెం సేపటికి పెద్దగానే వినిపించసాగాడు. నీవు చక్రవర్తివి మాత్రమే కాదు అంటున్నది ఆ రాణి. నీవు కేవలం నిన్న ప్రపంచంలోనికి అడుగిడిన మానవ మాత్రుడవు. ఒకవేళ రేపు నీవు నిష్క్రమించవచ్చును కూడా! ఆ పెద్దాయన చెప్పినట్లుగా నా చక్రవర్తి పాలనే కాక – కొన్ని బాధ్యతలు ఉన్నవి, మానవునికి దేవుడు ఏర్పరచినవి. నీ ఆత్మకి సంబంధించిన బాధ్యతలు – ఆత్మను రక్షించుకోవాలి. అంతేకాక దేవుని రాజ్యాన్ని మానవుల మధ్య నెరవేరనివ్వాలి. ఇంతకుముందు రాజులు ఏమిచేశారో అని కాదు, నీవు ఏమిచెయ్యాలని అనుకుంటున్నావు అది కాదు కాని దేవుడు నిన్ను ఏమిచెయ్యమంటున్నాడో అని ఆలోచించు.

అతను కండ్లు తెరిచాడు. అతని భార్య అతని నిద్రలేపింది. గడిచిన మూడు అనుభవాలలో అతను ఏమి చెయ్య నిశ్చయించబడినది అది రాబోయే యాభై సంవత్సరాలలో చెప్పబడుతుంది.

# శారా అబ్రాహాము

ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు వందనములు. గత 2011లో దేవుని ప్రేమ కృలను బట్టి నా సాక్ష్యము 8 మాసములు ప్రచురించిన హన్నాకృప వారికి నా హృదయపూర్వక వందనాలు. యాదవులమైన మేము గత 26 సం॥లుగా క్రైస్తవులుగా జీవించి మహాకృప పొందియున్నాము. ఏకీడు రానీయక మాకెంతో కాపుదలనిచ్చారు యేసయ్య. నాకు దేవుడు ఎంతో మంచి ఆరోగ్యం ఇచ్చారని ఇది పేరెంట్స్ వలన వచ్చినది కాదని నేను అనేకసార్లు సాక్ష్య సమయాన చెప్తుండేదాన్ని. సాతాను ఓర్వలేకపోయింది. ఎప్పుడు దొరుకుతానా అని ఎదురుచూసింది.

నాకు షుగర్, బి.పి.లు కూడ లేవు. 64 సం॥ వరకు చాలా యోగ్యమైన ఉన్నతమైన ఆరోగ్యం యేసయ్య ఇచ్చారని చాలా ఆనందించాను. లివర్‌లో రాళ్ళు 1993లో ఆపరేషన్ లేకుండా స్వస్థత, 2008లో కళ్ళలో శుక్లాలు, నడుంనొప్పి, కిడ్నీ ప్రాబ్లం ఇవ్వన్నీ స్వస్థత పొందియున్నాను. మోకాళ్ళ నొప్పులు 2008లో ప్రారంభమైనవి. నా తెలివితక్కువ బుద్ధిహీనతల వల్ల ఆర్.ఎం.పి. లేడి డాక్టర్‌తో ఇంజక్షన్స్ చేయించాను. ఒక వారం చేయించాను. మరల నెల్లాళ్ళకి మరల నెప్పుల వలన మరల చేయించాను. ఆ మొదటి ఇంజక్షన్ ఆమె ఎలా చేసిందో గాని నీడిల్ పెట్టగానే అగ్గిపుల్ల వేసినట్లుగా మండి బాధతో ఏడ్చాను. పవర్‌ఫుల్ కదాండీ! అలాగే ఉంటుంది అనింది 2012, మే 1వ తేదీన. అంతే ఆ రోజు నుండే చాలా ఏడ్వటమే నా పని. అరచేయంత కమిలిపోయిన దానిలా అయింది. పొంగడం, అంత పెద్ద దద్దురుగా అయిపోయి భరించలేని బాధ వలన నాకు ప్రతి దినమూ ఏడుపే !

ఎవరు ఎక్కడ సువార్త మీటింగ్స్ పెట్టినా, స్తుతి కూటాలు పెట్టినా స్కూటర్ నడుపుతూ వెళ్ళి రావడం, పాటలు పాడడం, సాక్ష్యము చెప్పడం బైబిలు చదవడం, దేవుడిచ్చిన వరం అని సంతోషం తృప్తి కల్గిన నన్ను సాతాను చాలా శోధించినది. ఈ వయసులో ఇంత చురుకు హుషారు మీకు దేవుడిచ్చిన వరం అని ఎందరో సహోదర సహోదరీలు ఆదరణగా అనేవారు. ఎంతో ఆనందంతో యేసయ్యను స్తుతించేదానను. ఇంజక్షన్ రాంగ్ చేసిందట ఆమె. నాకు చాలా భరించలేని బాధతో ఎంతో ఏడ్చాను. నా కుడిమక్కిపై చాలా పెద్ద గాయం (పుండు) అయింది. బాగవడం కష్టమన్నారు. సర్జరీ చేయాలన్నారు. తొడపై స్కిన్ తీసి సెప్టిక్ అయిన ఆ పుండుపై వేయాలన్నారు. మాకు తెల్సిన మరో చిన్న వైద్యులు నాకు డైలీ వచ్చి డ్రస్సింగ్ చేశారు. ఫలితం లేదు. సర్జరీ చేయల్సిందే అన్నారు. చాలా భయపడినాను. నాకు 3 డెలివరీస్‌కే ఆపరేషన్స్ గాని ఎక్కువ బాధ ఇబ్బందులు ఎరుగను. ఈ వయసులో ఇపుడు ఇలాంటి సర్జరీయా? ప్రార్థనలో ఎంతో ఏడ్చాను. దేవుని చిత్తం! నాకు సర్జరీ జూలై 10న చేశారు. పదిరోజులు హాస్పెటల్‌లో అడ్మిట్ చేసి ఇంజక్షన్స్, టాబ్లెట్స్ ఇచ్చి ట్రీట్‌మెంట్ చేసి అబ్జర్వేషన్ అయినాక ఆపరేషన్ చేశారు. మక్కి తీసేస్తారేమోననే భయం ఆందోళనల వలన షుగర్, బి.పి. నాకు ఎటాక్ అయినవి అందువలన పదిరోజులు షుగర్, బి.పి. నార్మల్‌కి రప్పించి సర్జరీ చేశారు వైద్యులు.

ఆ సర్జరీ చేసినట్లు నాకు తెలియలేదు. కాని మత్తు వీడాక చాలా బాధ, నరకం అనిపించింది. దేవుని కృపతో ధైర్యం కలిగింది. దేవుడు నా ఈ పరిస్థితికి ఎందరో దైవ జనులని నా కొరకు ప్రార్థనలు చేయుటకు ఏర్పాటుచేసి యున్నారని వారి వారి రాకల వలన ఫోన్లవలన తెల్సి సంతోషించాను. నన్ను చూట్టానికి వచ్చిన అనేకమంది దైవజనుల వలన వారి ప్రార్థనల వలన నాకు ధైర్యం కల్గింది. వారందరికి నా హృదయపూర్వక వందనాలు. ఈ వయసులో (64) సర్జరీ చేయడం బాధాకరం, భయమూను. కాని యేసయ్య నా భయాన్ని పోగొట్టారు. సర్జరీ అయిన 20 రోజులకే దేవుని అనంతమైన కృపతో లేచి తిరుగగల్గాను. హల్లేలూయా! ఇంకా గాయాలు కొంచెం మానాలి. దేవుడు నాకు పునర్జన్మ ఇచ్చారు. దేవునికి స్తోత్రములు. మూడు నెలలైనా రెస్టుగా బెడ్‌పై ఉండాలి. మీ దేవుడు మీ పక్షాన ఉన్నాడు అని అన్యులు నన్ను చూసి అంటున్నారు. దేవుడు నా పట్ల చేసిన ఈ అద్భుతాన్ని అన్యులకు చెబుతూ యేసు సువార్తను అనేకచోట్ల నా జీవితాంతం ప్రచారం చేయాలని తీర్మానించుకున్నాను. అందరికి వందనాలు.

# యేసుప్రభువు మా ఇంటికొచ్చారు 3

గుండాబత్తిని

**9. మా అన్న యొక్క భక్తి జీవితము :**

మా అన్న మొదటిపేరు యానాదయ్య. మా తల్లిదండ్రులు క్రైస్తవులైనాక, ఆయనకు దేవిడ్ అని పేరు పెట్టారని ముందే చెప్పాను కదా!

మా అన్న చాలా అందమైన వ్యక్తి. హైస్కూలు చదువు పూర్తిచేసి, బాపట్లలో టీచరు ట్రైనింగ్ చేసి, చిన్న వయసులోనే ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు

మా అన్న చాలా సజ్జనుడు, ప్రార్థనాపరుడు, చాలా మంచి గొంతు, చక్కగా పాటలు పాడుతారు. అనేక పాటలు వ్రాశారు. నాకు ఊహ తెలిసినది మొదలు, మా అన్న చనిపోయే వరకు – ఆయన నోటిగుండా, ఒక్క బూతుమాట రావడము నేను చూడలేదు. మా అన్న సినిమాలు కూడా చూడరు.

చాలాసార్లు ఆడపిల్లలు ఆయన వెంటపడినారు. గానీ, ఆయన ప్రేమకలాపాలకు ఎన్నడూ తావు ఇవ్వలేదు. అక్రమ సంబంధాల మచ్చ ఆయనకు లేదు. ఆయన హైస్కూలు చదువులోను, టీచరు ట్రైనింగ్‌లోను, తన ప్రవర్తనకు గాను ప్రతి సంవత్సరం బంగారు పతకము పొందేవారు.

కావలికి తూర్పుగా రాముడుపాలెం అనే జాలరి గ్రామములో ఆయనకు టీచరు పోస్ట్ ఇచ్చారు. మా జిల్లాలో మగ టీచర్‌ని అయ్యోరు అని, లేడీ టీచర్‌ని అయ్యోరమ్మ అని పిలుస్తారు. రాముడుపాలెంలో అన్నీ పూరిగుడిసెలే నివాసం. మా అన్న కూడా ఒక గుడిసెలో నివసించారు. ఉదయాన్నే కొందరు జాలరి మగవాళ్ళు మా అన్న దగ్గరకు వచ్చి, అయ్యోరూ! రాత్రంత నీ గుడిసె ఊగిపోతూ ఉందే అనేవారు. అనగా మా అన్న రాత్రంతా ప్రార్థనలో ఉన్నప్పుడు ఆయన ఇల్లు ఊగిపోయేది.

**10. టీచర్ ట్రైనింగ్ కాలములో ఒక సంఘటన :**

మా అన్న బాపట్లలో టీచర్ ట్రైనింగ్ చేసేరోజుల్లో ఒక భక్తుడు ద్వారా క్రైస్తవ మహాసభలు జరుగుచున్నాయి. ఆ భక్తుడికి ఒక వరముంది. అదేమనగా – ఆయన ప్రజలందరిని వరుసగా కూర్చోబెడతారు. ఒక్కొక్కరి దగ్గరకు వస్తారు. ప్రతి ఒక్కరు రెండు చేతులను దోసిలిగా చేసిపట్టుకొంటారు. ఆయన తన రెండు అరచేతులను దగ్గరగా కలిపి – ప్రజల యొక్క దోసిలిలో తన అరచేతులను పిండుతారు. వాస్తవంగా అతని అరచేతిలో ఏమి ఉండదు. ఆయన తన అరచేతులను ఒక్కొక్క దోసిలిలో పిండుచున్నప్పుడు – ఎవరు నిజమైన రక్షణ గలవారైతే – వారి దోసిల్లో ఈయన చేతులలో నుండి ద్రాక్షారసము పడుతుంది.

ఒకరోజు సభలో అలా చేస్తుండగా – మా అన్న దోసిట్లో ద్రాక్షారసము పడింది. స్త్రీలలో విమలమ్మ అనే టీచరు చేతిలో ద్రాక్షారసము పడింది. అన్ని వేలమంది ఉన్న సభలో ఈ ఇద్దరు దోసిళ్ళలోనే ద్రాక్షారసం పడింది. ఈ విషయం నగరమంతా తెలిసిపోయింది.

విమలమ్మగారి భర్త హెడ్‌కానిస్టేబుల్. వారు మా అన్నను వారింటికి పిలిచి, ఆమెకు తమ్ముడుగా స్వీకరించారు. విమలమ్మగారు చనిపోయేవరకు మా అన్నను స్వంత తమ్ముడుగా చూచుకొన్నారు.

తర్వాత కొంతకాలానికి ఆమెకు చిలకలూరిపేటకు బదిలీ అయింది. నేను కాలేజీ చదువుకొనే రోజుల్లో చిలకలూరిపేటకు వెళ్ళి – విమలమ్మ గారింట రెండు రోజులుండి వాళ్ళందరిని చూచి వచ్చాను. దీనిని బట్టి మా అన్న కొన్ని వేలమందిలో దేవుని దృష్టికి శ్రేష్టమైన భక్తుడని తెలుసుకోవచ్చును.

మా అన్నకు ఆరుగురు పిల్లలు. ముగ్గురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. అందరూ ఉద్యోగాలు చేస్తున్నారు. మొదటి ఇద్దరు కొడుకులు (స్టాలిన్, స్టీవెన్) తాము చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి పూర్తి సేవలో ఉంటున్నారు.

**11. నా విశ్వాసమునకు పునాది :**

1. నేను పుట్టకముందే నా తల్లిదండ్రులు యేసుప్రభువుని నమ్ముకున్నారు. గనుక, నేను క్రైస్తవ కుటుంబములోనే పుట్టి పెరిగాను. మా ప్రక్క ఇంటిలోనున్న

ఒక హిందువురాలు (ముసలామె) నాకు దేవదానము అనే పేరు పెట్టింది. ఆమె నాకు పెట్టిన పేరునే – మా తల్లిదండ్రులు అంగీకరించారు.

2. మా పెద్దక్క, అన్న పుట్టినపుడు – మాది హిందూ కుటుంబము గనుక – మా పెద్దక్కను యశోదమ్మ అనియు, మా అన్నకు యానాదయ్య అనియు పేర్లు పెట్టుకున్నారు. మారినాక – పిల్లల పేర్లు కూడా మార్చి యశోదమ్మకు యేసునాదమ్మ అనియు, యానాదయ్యకు డేవిడ్ అనియు పేర్లు మార్చారు. మా చిన్నక్క కూడా మారినాక పుట్టింది గనుక – ఆమెకు సువార్తమ్మ అని పేరు పెట్టారు.

3. మా గ్రామంలో మా ఇల్లు తప్ప వేరొక క్రైస్తవ కుటుంబము లేదు గనుక, ఏ సువార్తికుడు వచ్చినా మా ఇంటికే వచ్చి ప్రార్థన పెట్టేవారు.

4. ప్రార్థన, భోజనాలు ముగిసినాక, చాలా రాత్రివరకు రకరకాల భక్తుల గురించి, దేవుని అద్భుత కార్యాల గురించి చర్చించుకొనేవారు. నేను అవన్నీ వింటూ ఉండేవాడ్ని. అందువలన నాకు దేవుని మీద విశ్వాసము, దేవుని శక్తి మీద నమ్మకము బలపడింది.

5. మా ఇంట్లో సంఘ రాజకీయాలు గాని, ఇతరుల మీద చెడుగా మాట్లాడుకోవడము గాని ఉండేది కాదు. పైగా ఆ రోజుల్లో భక్తి మాటలేతప్ప, చర్చి రాజకీయాలు ఉండేవి కాదు.

6. మా ఇంట్లో నిత్యము ఆధ్యాత్మిక పారాయణం ఉన్నందున, నాకు విశ్వాసమునకు పునాది మా ఇల్లే!

**12. నేను దేవుని సేవలో ప్రవేశించిన విధానము :**

నేను 1945 సెప్టెంబరు 27వ తేదీన జన్మించాను. భక్తిగల కుటుంబములో జన్మించాను గనుక చిన్నప్పటినుండి భక్తిగానే జీవించాను. అయిననూ ఏ తప్పులు చేయలేదని చెప్పలేను. కాలానుగుణంగా వయసు వాతావరణమును బట్టి సహజ నేరాలు చేసినవాడనే!

1969 మే నెల నాటికి కాలేజి చదువు అయిపోయింది. డిగ్రీ పాస్ కాలేదు. ఉద్యోగాలు రావు. పలుకుబడి లేదు. లంచాలు కట్టలేము. బ్రతుకు దెరువు సంపాదించుకోక తప్పదు. అప్పటికే రక్షణానుభవము పొంది, పరిశుద్ధాత్మను పొంది, దేవుని మహిమను, శక్తిని ఎరిగి యున్నాను.

9వ తరగతి చదివే రోజుల్లో – ఒకరాత్రి కలలో ప్రభువు స్వయముగా తన రక్తముతో నా హృదయాన్ని కడిగారు. మరొక రాత్రి దర్శనములో – పరలోకమునకు మహిమ శరీరముతో వెళ్ళాను. దేవదూతలను, వారు పాటలు పాడుటను చూశాను. ప్రభువు నాతో మాటాలాడినారు. పరలోకములో నన్ను ఉండనిమ్మని ప్రభువును అడిగాను. “నేను త్వరగా రాబోతున్నాను, నేను వచ్చి నిన్ను తీసుకొని వెళ్ళేవరకు జాగ్రత్తగా ఉండుము” అని చెప్పి మా ఇంటికి పంపారు.

కోత విస్తారముగా ఉంది, పనివారు కొద్దిగా నున్నారని యేసుప్రభువు చెప్పిన మాటలు (మత్తయి 9:38) గుర్తుకొచ్చాయి. యేసుప్రభువునే ఉద్యోగం అడుగుదామని ఆలోచన వచ్చినది. ప్రభువును ఈ క్రింది విధముగా ప్రార్థించాను.

“యేసయ్యా! నా పేదరికము వలన, పరిస్థితుల ప్రభావము వనల నేను సరిగా చదువుకోలేకపోయాను. నా చదువుకు ఉద్యోగం సంపాదించలేను. భోజనము కావాలి. నీ దగ్గర బోలెడు ఉద్యోగాలున్నాయని చెప్పావు కాబట్టి నీకిష్టమైతే నాకొక పని చూపించి, పట్టెడన్నము పెట్టయ్యా!” అని అడిగాను.

ఈ విధముగా రాత్రులు ఉపవాసముండి ప్రార్థిస్తున్నాను. రెండవరోజు అర్ధరాత్రిలో దేవుడు నాతో మాటలాడి, నన్ను తన సేవకు రమ్మని పిలిచారు.

నేను నశించిపోతున్న ఆత్మల ఎడల భారము కలిగి దేవుని సేవకు రాలేదు. బ్రతుకుదెరువు కొరకు సేవలో భాగమిమ్మని దేవుడిని అడిగాను. దేవుడు నన్ను తన పనికి రానిచ్చారు.

**10వ పేజి తరువాయి భాగం**

పాడుచు యేసుక్రీస్తుని స్తుతించుచు కీర్తనలు పాడుచు వచ్చిరి గనుక తాను చెప్పినట్లు ఆయన పనివారు వారిని కొట్టి గాయపరిచిరి. అయినను మరునాడు గాయముకు కట్లు కట్టుకొనివచ్చిరి. అప్పుడు వారిని పిలిచి ఇది ఆఖరు హెచ్చరిక. మరల వచ్చిన నిశ్చయముగా మిమ్ము చంపించెద నని బహు ఆగ్రహముతో హెచ్చరించెను. ఇదంతా ఆయన కుమారుడైన జి.వి. వేదనాయగం గమనించుచుండెను. ఈయన తనలో తాను క్రీస్తు తసేవకుల భక్తి తాత్పర్యమును గూర్చి ఆలోచించుచు తన తండ్రి చెప్పింది చేసే వ్యక్తి అని ఏమి జరుగునో అని భయపడి ఒక తీర్మానము చేసుకొనెను. నిజ దేవుడెవరో రూఢిగా ఈ రాత్రి తెలుసుకోవలెను. అంతవరకు నిద్రించకూడదని దీక్షవహించి ధ్యానించు చుండెను. ఎవరు నిజదైవమో తెల్లవారక మునుపు ప్రత్యక్షము కావలెనని కనిపెట్టుచుండెను. నిద్రకాయలేక తెల్లవారు జాము నాలుగు గంటలకు కునికెను. ఇట్లు మగత నుండగా దీపపు వెలుగులో పొగ వచ్చుచున్నట్లు కనబడెను. ఆ పొగలో నాగుపాము కనబడినది. ఆయన భయభ్రాంతుడై తనను ఏమి చేయవద్దని మనవి చేయుచుండగా ఉరుము వంటి శబ్దము వెంటనే ప్రకాసమానమైన వెలుగు వచ్చెను. ఆ వెలుగులో సిలువ కనబడెను. ఆ సిలువలో నుండి నీ తండ్రి హింసించుచున్న యేసు క్రీస్తును అను స్వరము స్పష్టముగా వినబడెను. నన్ను వెంబడించుము, నీ తండ్రి పూజించుచున్న పామును దాని పన్నెండు పిల్లలను పట్టుకొని నా వెంబడి రమ్ము, నేను చూపించు స్థలములో వాటిని వేయుమనెను. దానికి పిల్లలు లేవు అని అనగా సరిగా చూడు పిల్లలున్నవని శబ్ధము వచ్చెను. వాటిని పట్టుకొనగా ఆయనను ఎత్తైన కొండపైకి తీసుకొని వెళ్ళి పెద్ద అగాధమును చూపించి అగాధములో పడవేయించెను. వెంటనే మెళకువ వచ్చెను. తక్షణము పనివారిని ఆ సువార్తికులకు హాని చేయవద్దని చెప్పి తండ్రికి విషయము తెలుపుటకు పరుగున పోయెను. తలుపు తట్టగా తండ్రి పూజ గది తలుపు వేయలేదు. వేళమించిపోయినను ఆయన రానందున తలుపు బద్దలు చేసిచూడగా ఆయన చనిపోయి ఉండెను. కారణమేమని వైద్య పరీక్ష చేయించగా ఏదో విషపురుగు వలన మరణించినట్లు నిర్ధారించిరి. వెంటనే మా తాతగారు సాహసించి ఎంతమంది వద్దనినను నాగుపామును చంపించెను. దర్శములో చూచినట్లు ఇంక పన్నెండు పిల్లలు గలవు. వాటిని కూడా చంపమనగా అపహాస్యము చేసిరి కాని ఆయన పట్టువదలనందున పూజ సామానులు తీసిచూడగా ఒక మూల పన్నెండు పిల్లలు కూడా కనబడెను. వాటిని చంపి వేయించెను. వెంటనే క్రీస్తు సేవకులను పిలిపించి కుటుంబ సమేతముగా కన్యాకుమారి నదిలో బాప్తీస్మము తీసుకొనిరి.

వి.జె.పట్నాయక్, సికింద్రాబాద్

గత సంవత్సరము ఆగష్టు నెలలో ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో మధ్యాహ్నం12:40 కి ఆన్ చేసినపుడు 'స్రవంతి' ప్రముఖులతో పరిచయ కార్యక్రమములో ఝాన్సి కె.వి. కుమారి గారు పై సాక్ష్యము వ్రాసిన పట్నాయక్ గారిని పరిచయం చేశారు. ఆ కార్యక్రమ మంతా విన్నాను. నాకు కొంత ఆశ్చర్యము , సంతోషము కలిగింది. 2010 సంవత్సరములో విశాఖపట్నం వైయంసిఎ లో జరిగిన రాష్ట్ర క్రైస్తవ రచయితల సదస్సులో ఝాన్సి గారితో కలిగిన పరిచయాన్ని బట్టి పట్నాయక్ గారి సాక్ష్యము సంపాదించగలిగాను. వారు వారి సాక్ష్యము పంపించారు.

పట్నాయక్ గారు అనేక గ్రంధములు రచించారు. అందులో " వేదముల సాక్ష్యము "ను హన్నాకృపలో ఆరు నెలలుగా ప్రచురిస్తున్నాము. ఈ చిన్న పుస్తకము వెల 5/- రూపాయలు మాత్రమే. 100 పుస్తకములు 350/- రూ॥ పోస్టేజి 50/-. కావలసిన వారు రచయితను సంప్రదించగలరు.

**అడ్రస్సు :- వి.జె.పట్నాయక్**
**c/o ఎ.జె.పట్నాయక్**
హెచ్.యస్.జి.పోస్ట్‌మాస్టర్ (రిటైర్డ్ )
**# 1-1-385/14**
**గాంధి నగర్, హైదరాబాద్-80**
**సెల్: 9441110900, 9440934777**

ఎడిటర్

# సువార్తలలోని యేసు కథ



యేసయ్య ఇంటికి వచ్చినప్పుడు అతనే తల్లి, తండ్రి. బంధువులందరు ఇంట్లో ఉన్నంత ఆనందం నెమ్మది తను పొందింది. ఇప్పుడు ఆయన చెప్పిన సంగతులన్ని ధ్యానిస్తే ఆయన మరణించి తిరిగిలేస్తాడు అనే నమ్మకం తనలో స్థిరపడింది. ఆయన శరీరాన్ని ఈ అత్తరుతో ప్రతిష్టించాలి అనుకుంది. ఈ ఆలోచన ఆయన మరణాన్ని గురించి ఆలోచించిన తర్వాతే తనకు కలిగింది. ఆయన మరణాన్ని గురించిన విషయం దేవుడు మనుష్యులకు అంటే ఆయన శిష్యులకు, ఆయనను ప్రేమించిన వారందరికి మరుగుపరచి తనకు ఒక్కదానికే బయలు పరిచాడు. ఇది యదార్ధము!

మరియ లేచి తన ముసుగు క్రింద తన చేతిలోని బుడ్డీని పదిలంగా పట్టుకుంది. భోజనశాలలోకి ప్రవేశించింది. లోపల ఉన్న వారంతా తన రాకతో మౌనమయ్యారు. తల వంచుకుని యేసయ్య పాదాల వద్దకువచ్చి ఆ ప్రక్కన ఉన్న పూలకుండిలో తన చేతిలోని బుడ్డి పెట్టి గట్టిగా వత్తింది. శబ్దం చేస్తూ మూత పక్కకు వచ్చింది. ఆ మూతని పూలకుండీ మీద పెట్టి చిన్నగా కొట్టింది. అది చాలా విలువైన అత్తరు బుడ్డి. ఒక్కసారి ఇల్లంతా కమ్మని వాసనతో నిండిపోయింది. యూదులు భోజనమునకు నేలమీద పరచిన పరుపుమీద ఆరు అంగుళాల ఒంపు కలిగిన బల్ల చుట్టూ అందరి కాళ్ళు గోడలవైపుకు చాచి ఎడమ చేతి మీద ఆనుకొని పండుకున్నట్లు కూర్చుంటారు. మరియ - యేసు పాదాల వద్దకు వచ్చినప్పుడు ఆయన ఎడమచేతిని బల్లకానించి కూర్చున్నాడు. అప్పుడు మరియ ఆయన కండ్లలోకి చూస్తు ఆ బుడ్డిలోని అచ్చజఠామాంసి అత్తరును కొంచెం ఆయన తలమీద పోసి మరలా యేసు పాదముల యొద్ద కూర్చుండి, ఆ బుడ్డిలో అత్తరును ఆయన పాదముల మీద పోసి, తన తలవెంట్రుకలను ఒక చేతితో లాగి ఆయన పాదములపై ఉన్న అత్తరును తుడిచింది.

అందరు మరియను చూస్తున్నారు. ఇప్పుడు ఆమె లేచి నిలుచుంది. యూదా ఇష్కరియోతు "ఈ అత్తరును మూడు వందల దేనారములకు అమ్మి బీదలకియ్య వచ్చునే?" అన్నాడు.

అందరూ యూదా వైపు చూచారు.

యేసు "ఈమె జోలికి పోకుడి" అని యూదా వైపు చూచాడు. ఆయన కన్నులు తీవ్రముగా ఉన్నవి. యూదా వెంటనే తన కన్నులు క్రిందకు దించుకున్నాడు. మరలా "ఈమెను ఎందుకు తొందరపెట్టు చున్నారు?" అన్నాడు.

"ఈమె నాయెడల మంచికార్యము చేసెను" అని ఇప్పుడు సీమోను వైపు, మార్త వైపు చూసి "బీదలు ఎల్లప్పుడు మీతోనేయున్నారు'' అని యూదావైపు చూచి "మీకిష్టమైనప్పుడెల్లా వారికి మేలు చెయ్యవచ్చును" అని అందరివైపు చూస్తూ "నేను ఎల్లప్పుడు మీ యొద్ద ఉండను" అనగానే మరియ కండ్లు నీళ్ళతో నిండినవి.

"ఈమె తన శక్తి కొలది నా భూస్థాపన నిమిత్తము నా శరీరమును ముందుగా అభిషేకించెను" అనినప్పుడు మరియ తలవంచుకొని మౌనంగా కన్నీరు కార్చసాగింది.

''సర్వలోకములో ఎక్కడ ఈ సువార్త ప్రకటింపబడునో అక్కడ ఆమె చేసినదియు జ్ఞాపకార్ధముగా ప్రకటించబడును అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని మరియ వైపు చూచాడు. మరియ మౌనంగా గదిలో నుండి బయటకు వచ్చింది. తన గదిలోకి వెళ్ళి కూర్చుంది. ఇదంతా ప్రభువు చిత్తప్రకారముగా జరిగింది. లేకుంటే తన హృదయములో ఆయన మరణమునకు ముందు ఆయన శరీరాన్ని అభిషేకించాలి అనే ఆలోచన ఎలా కలిగింది? ఔను ప్రభువు నాకు ఒక్కదానికే ఆయన మరణిస్తాడు అని తెలిపాడు. కాని అక్కడ ఉన్నవారిలో ఎవరికి ఈ భావన లేదని దిండు మీద తలపెట్టుకొని ఏడ్వసాగింది.

భోజనము అయిపోయిన తర్వాత అందరు బయట కూర్చున్న ప్పుడు శిష్యులు యేసును సీమోను దగ్గర వదిలి, వారు రాత్రికి పండుకొన వలసిన ప్రదేశమునకు వెళ్ళారు. కాని యూదా ఒక్కడే బయటకు వెళ్ళాడు. తనను ఎవరు గమనించడం లేదని నిర్ధారించుకొని గబగబ నడువసాగాడు.

మరియను గురించిన ఆలోచనలు అతనిని వెన్నాడుతున్నాయి. యేసు మరణిస్తాడని ఆమె ఒక్కతే ఊహించింది. బహుశా ప్రభువు ఆమెకు చెప్పియుంటాడు. కాని అలా ఎన్నటికి జరుగదు. ఆయన యెరూషలేము వచ్చినప్పుడు ఒంటరిగా రాత్రిపూట మాత్రమే ప్రార్థనలో ఉంటాడు. అది కూడా ఒలీవల కొండమీద గెత్సెమనే తోటలోనే! అప్పుడు శిష్యులు కూడా ఆయనతో ఉంటారు. అప్పుడు గొప్ప రోమా సైన్యముతో ఆయన దగ్గరకు వెళ్తే సహస్రాధిపతి సమక్షములో యేసు తన మహిమను చూపిస్తాడు. ఇందుకు రోమా సైన్యాధికారి సహస్రాధిపతి కూడ సాక్షియై యుంటారు. అప్పుడు ఆయనను బంధింపవచ్చిన దేవాలయ అధికారులు వారి బంట్రోతులే యేసును కొనియాడి ఆయనను ఊరేగిస్తూ దేవాలయము వద్దకు తీసుకొని వస్తారు. అందరికంటే నేనే ముందుగా ఆ సమూహమును నడిపిస్తాను అనుకుంటూ ఆలోచిస్తూ హుషారుగా ప్రధానయాజకుడైన కయప ఇంటికి చేరాడు.

ప్రధానద్వారము వద్దనున్న ద్వారపాలకులు యూదాను అడ్డగించారు. "నేను ప్రధానయాజకునితో అతి ముఖ్యమైన విషయం చెప్పడానికి వచ్చాను. మీరు లోనికి వెళ్ళి నజరేయుడైన యేసు శిష్యులలో ముఖ్యుడైన యూదా ఇస్కరియోతు వచ్చాడని చెప్పండి" అన్నాడు. ద్వార పాలకులలో ఒకడు లోనికి వెళ్ళి వెంటనే వచ్చి యూదాను వెంటబెట్టుకొని లోనికి తీసుకొనివెళ్ళారు.

ప్రధాన యాజకుడైన కయప, ఆయన మామ అయిన అన్నా గారు తమ ఆసనములమీద కూర్చుని ఉన్నారు. యూదా – వారికి దగ్గరగా వెళ్ళి "ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి" అని వారితో ఉన్న మరి ఇద్దరి వైపు చూచాడు.

"పరవాలేదు చెప్పు" అన్నాడు అన్నా.

"నేను నజరేయుడైన యేసుని శిష్యుడను. ఆయనను నేను మీకు అప్పగించితే నాకేమి ఇస్తారు?" అన్నాడు.

అందరు కొంచెంసేపు మౌనంగా ఉన్నారు.

"ముప్పది వెండినాణెములు తూచి ఇస్తాము" అన్నాడు కయప.

యూదా మనస్సు చివుక్కుమంది. తను చేస్తున్న పని సామాన్య మైనది కాదు. అందుకు ముప్పది వెండి నాణెములేనా? అనుకున్నాడు. ఇప్పుడు డబ్బు ముఖ్యము కాదు. తన ప్రణాళిక గొప్పది. యేసు మెస్సయ్య అయిన తర్వాత ఆయన ధనమంతా తన దగ్గరే ఉంటుంది కదా! అనుకున్నాడు.

"సరే!" అని బయటకు వచ్చాడు యూదా.

✦ ✦ ✦

మరునాడు యేసు దేవాలయములో బోధిస్తున్నాడు. జనం ఆయన చుట్టూ ఉండి వింటున్నారు. యేసును బలవంతంగా ఎదుర్కోవడానికి వారికి ధైర్యంలేదు. జనమంతా ఆయన పక్షంగా ఉన్నారు. కనుక ఆయన నోటిద్వారా ఏదైనా ఒక కాని పదాన్ని బయటకు రాబట్టాలని ఆలోచించారు.

ఇప్పుడు యాజకులు (సద్దూకయ్యులు) శాస్త్రులు (పరిసయ్యులు) మరికొందరు పట్టణపు పెద్దలు ప్రభువు వద్దకు వచ్చారు.

"నీవు ఏ అధికారము వలన ఈ క్రియలు చేస్తున్నావు?" అని అడిగారు.

అంటే – ఏదైనా ప్రవచనము చూపిస్తాడా? లేక సన్‌హెడ్రిన్ సభవారు అధికారాన్ని ఇచ్చారా? లేక దైవత్వముతో కూడిన అధికారమా? అని వారి ఉద్దేశ్యము.

**సెప్టెంబరు నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**

# North East West South వార్తలు

## అమెరికాలో పాస్టర్‌కి జైలుశిక్ష

**ఫినెక్స్, ఆరిజోనా :** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఒకటైన ఆరిజోనా రాష్ట్రంలోని ఫినెక్స్ పట్టణంలో పాస్టర్ తన ప్రైవేటు భవనంలో బైబిల్ స్టడి నిర్వహించినందుకు 12,000 డాలర్లు (ఆరు లక్షలు) జరిమాన, 60 రోజుల జైలు శిక్ష విధించారు. పాస్టర్ మైఖెల్ మరియు సూసన్న 2005 నుండి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఇంట్లోనే బైబిల్ స్టడి నిర్వహించేవారు. అయితే అతని పొరుగువ్యక్తి దీని విషయమై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దేశ సార్వత్రిక హక్కులలో ఒకటైన మత స్వేచ్ఛ హక్కును స్థానిక రాష్ట్ర చట్టాలు దేశ రాజ్యాంగాన్ని కాలరాస్తూ క్రైస్తవులపై ఉక్కుపాదం మోపుతున్నాయి. ముస్లిం జాతీయుడు బారక్ ఒబామా అధ్యక్షతన అమెరికాలో పరిపాలన అధ్వాన్నంగా మారి క్రైస్తవులకు, యూదులకు శ్రమలు ఎక్కువైనాయి.

## ఇరాన్ పాస్టర్ నాదర్‌ఖాని విడుదల

**తెహెరాన్, సెప్టెంబర్ 10 :** ఇస్లామిక్ అతివాద ప్రాబల్యం అధికంగా ఉన్న ఇరాక్‌దేశంలో నాదర్‌ఖాని అనే పాస్టర్‌ను 2009లో చర్చి రిజిస్ట్రేషన్ కొరకు అధికారులను సంప్రదించగా వారు షరియ చట్టం క్రింద అక్రమంగా నిర్భంధించారు.

ఆ తరువాత మరణశిక్ష విధించారు. అయితే ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన నిరసనలకు తలొగ్గి, క్రైస్తవ విశ్వాసం వీడితే క్షమాభిక్ష పెడతామని అధికారులు తెలిపారు. నాదర్‌ఖాని దానికి ఒప్పుకోలేదు. చివరకు కాళ్ళబేరంగా మహ్మద్‌ను దేవుని ప్రవక్తగా ఒప్పుకుంటే క్షమిస్తామని చెప్పారు. చావనైన చస్తాను కాని ఆ పని చేయనని పాస్టర్ తెగేసి చెప్పడంతో చేసేది లేక సెప్టెంబర్ 8న ఆయనను విడుదల చేసారు. నాదర్‌ఖానిని దేవదూషణ, ఇస్లామ్‌ను వీడడం, వంటి కేసుల క్రింద మూడు సంవత్సరాల శిక్ష విధించారు. అయితే ఇప్పటికి ఆయన ఆ కాలాన్ని పూర్తి చేయడంతో విడుదల చేయబడ్డారు.

## నైజీరియాలో క్రైస్తవులపై దాడి

**నైజీరియా, సెప్టెంబరు 30 :** ఇస్లామిక్ తీవ్రవాదులు కొంతకాలంగా సాగిస్తున్న నరమేధం ఆగే సూచనలు కనబడడం లేదు. ఏకపక్షంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను – తెగల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంగా ఇస్లామిక్ సహోదర దేశాలకు తన వంతు సాయం చేస్తున్న బారక్ ఒబామా నేతృత్వంలోని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో ఇస్లామిక్ తీవ్రవాదులు ఇంకా రెచ్చిపోయారు.

ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన కథనం ప్రకారం సుమారు ఏడుమంది సాయుధులైన తీవ్రవాదులు పాస్టర్ ఆదు డి. గడ్‌జయ్ చర్చిలోనికి ప్రవేశించి పాస్టర్‌ను, కుటుంబం మొత్తాన్ని చంపచూశారు. వారు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో పాస్టర్ కుమారుడు థామస్ కాలులోకి బుల్లెట్లు దూసుకుపోయాయి. కాల్పుల శబ్దానికి కొంతమంది పారిపోగా పాస్టర్ భార్యను, మిగిలిన పిల్లలను ఇంట్లో పెట్టి నిప్పంటించారు. తీవ్రవాదులు 'అల్లా హో అక్బర్' అంటూ నినాదాలు చేస్తూ వెళ్ళిపోయారు. అయితే సజీవదహనం కాకుండా పాస్టర్‌గారి భార్య, మిగిలిన పిల్లలు తప్పించుకున్నారు. ఆ రాత్రంతా ఎక్కడివారు అక్కడే దాగి, ఉదయం పరిస్థితి సమీక్షించుకున్నారు. గాయపడిన థామస్‌ను హాస్పిటల్‌కు తీసుకొనివెళ్ళారు. పాస్టర్ కుటుంబం ఆ ప్రాంతం వదిలి వేరే ప్రాంతంలో తలదాచుకుంటున్నారు.

ఇప్పటికైనా ప్రపంచదేశాలు నైజీరియాలోని ఇస్లామిక్ తీవ్రవాదుల అణచివేతకు చర్యలు చేపట్టాలని శాంతికాముకులు కోరుకుంటున్నారు.